17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 6 జనవరి 2024 | పేజీలు : 12

### సర్కార్ భూముల కబ్జాలపై
## రెవెన్యూ అధికారుల కన్నెర్ర

▸▸ నాగారం, కుందన్‌పల్లి, చిర్యాల్ లో అక్రమంగా నిర్మించిన ఇండ్ల నిర్మాణాల కూల్చివేత ▸▸ తిరిగి నిర్మిస్తే జైలు కూడు తప్పదన్న కీసర తహశీల్దార్ అశోక్ కుమార్



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 05): మండలంలోని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ, చీర్యాల గ్రామాల్లో ప్రభుత్వ భూములో వెలిసిన నిర్మాణాలని రెవెన్యూ అధికారులు కూల్చివేతలు చేపట్టారు. మిగతా 3లో

### 57 టీంలతో ప్రజా పాలన దరఖాస్తులను
## వెబ్ సైట్‌లో నమోదు

▸▸ ప్రతి టీంలో 20 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ▸▸ అన్ని మండల కేంద్రాలలో సెంటర్లు
▸▸ ప్రతిరోజు రెండు షిఫ్టులలో 10 మంది చొప్పున డాటా ఎంట్రీ
▸▸ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలి
▸▸ ఈనెల 17 వరకు పూర్తి చేయాలి ▸▸ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05): ప్రజా పాలనలో భాగంగా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల వివరాలను ఎలాంటి తప్పులు దొరలకుండా వెబ్ సైట్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ నమోదుపై ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా పాలన దరఖాస్తులను వెబ్ సైట్ లో నమోదు చేసేందుకు 57 టీంలను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి టీంలో 20 మంది కంప్యూటర్ ఆపరేటర్లు ఉంటారన్నారు. మిగతా 3లో

### అన్ని శాఖల్లో ఈ-ఆఫీసు
## కార్యకలాపాలు చేపట్టాలి



**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్**

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 05) : జిల్లాలోని అన్ని శాఖల్లో ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు చేపట్టాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు. శుక్రవారం నాడు రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఇటీవలే రగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా చార్జి తీసుకున్న శశాంక జిల్లా అధికారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని, కార్యాలయాలలోని ఫైళ్లను పెండింగ్‌లో పెట్టకుండా త్వరితగతిన వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖలో ఈ-ఆఫీసు ద్వారా కార్యకలాపాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమసింగ్, భూపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి మతితప్పి మాట్లాడుతున్నారు

**సబితా ఇంద్రారెడ్డిపై డీసీసీ చాఫ్ చల్లా నర్సింహ్మారెడ్డి ధ్వజం**



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 05) : మాజీమంత్రి సబితాఇంద్ర రెడ్డి మతి తప్పిన మాటలు మాట్లాడు తున్నారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఒక నెల రోజులయ్యిందో.. లేదో..! అప్పుడే కళ్యాణ లక్ష్మితో పాటు ఇస్తామన్న తులం బంగారం ఎక్కడ? అని ప్రశ్నించడం ఆమె అవివేకానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. సబితాఇంద్ర మంత్రిగా పనిచేసిన బీఆర్ఎస్ పాలనలో ప్రజలకిస్తామన్న దళిత బంధు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, కేజీ టు పీజీ విద్యా ఎక్కడపోయిందో సమాదానం చెప్పే దైర్య ముందా అని ఆయన ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చే విషయంలో చిత్తశుద్ధి లేని ప్రభుత్వం... నోటిఫికేషన్లు ఇచ్చి ప్రశ్నపత్రాల లీకేజీలు చేసి వారి జీవితాలతో ఆటలాడుకున్న బీఆర్ఎస్‌లో మంత్రిగా చేసిన సబితారెడ్డి... కాంగ్రెస్ పార్టీ నెల రోజుల ప్రభుత్వం అప్పుడే హామీలు నెరవేర్చాలని అడుగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి హయాంలో అప్పులకుప్పగా మార్చిన రాష్ట్రాన్ని చక్కదిద్దుకోవడంలోనే నెలరోజులు గడిచిందని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్తను చిన్నాభిన్నం చేసిన మీరు కాంగ్రెస్ ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించడం శోచనీయంగా ఉందని చల్లా నర్సింహ్మారెడ్డి విమర్శించారు.

### ఆరు గ్యారెంటీ పథకాల అర్జీలకు
## నేడే చివరి అవకాశం

▸▸ ప్రజా పాలన కేంద్రాల వద్ద బారులు తీరిన జనం
▸▸ మళ్ళీ నాలుగు నెలల తర్వాత ఛాన్స్



ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మ కంగా చేపట్టిన ఆరు గ్యారంటీలకు.. ప్రజాపాలన కేంద్రాలకు అర్జీలు సమర్పిం చేందుకు దరఖాస్తుదారులు బారులు తీరుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాల దరఖాస్తులకు నేటితో చివరి రోజు కావడంతో ప్రజలు కంగారు పడుతున్నారు. ప్రజా పాలనలో అర్జీలు ఇచ్చేందుకు పరుగులు తీస్తున్నారు. ప్రజాపాలన కేంద్రాలతో పాటు మీసేవ, ఆధార్ కేంద్రాలకు జనాలు క్యూ కడుతున్నారు.

మిగతా 3లో

## అయ్యప్ప ఇరుముడి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, మేజర్‌న్యూస్ (జనవరి 05) : శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ముకునుర్ గ్రామంలోని అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి హాజరై ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఎమ్మెలేతో పాటు నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి పూజలో పాల్గొని మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రజలందరికీ అయ్యప్ప స్వామి అనుగ్రహం ఎల్లప్పుడు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ , మంకాల కరుణాకర్, గ్రామ అధ్యక్షుడు దొడ్డి కరుణాకర్, ఓఖీఖీ ఇబ్రహీంపట్నం మున్సిపల్ అధ్యక్షుడు చింతపట్ల కిరణ్, సల్మాన్, తదితరుల పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాల కూల్చివేత

## -శిఖం భూమి కబ్జా చేస్తే కఠిన చర్యలు -భూమి కొనుగోలు దారులు జాగ్రత్త అధికారుల సూచన







జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి05):కాసులకు కక్కుర్తి పడి కొంతమంది నాయకులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ప్రజలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.అలాంటి పరిస్థితే జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళ్లకుంటలో సర్వేనెంబర్ 169,208,211,212, 213 లో గల భిమినీ కొంతమంది రాజకీయ నాయకులు కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు.ఎఫ్ టిఎల్ లోని అనుమతులు లేకుండా కొనసాగుతున్న రెండు నిర్మాణాలను గుర్తించిన గ్రామస్తులు మున్సిపాలిటీ, నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు.గ్రామస్తుల ద్వారా ఫిర్యాదు అందుకున్న ఇరిగేషన్ ఇన్స్పెక్టర్ జనార్ధన్, జల్ పల్లి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారినీ హబిబ్ ఉన్నిస్సా, శుక్రవారం మున్సిపల్ సిబ్బంది కాజా, సిరాజ్ లతో కలిసి జెసిబితో రెండు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీ తాళ్లకుంట చెరువు ఎఫ్ టిఎల్ పరిధి శిఖం భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని 2018లో అధికారులు ఉత్తర్వులు జారీ,ప్రభుత్వ ఎఫ్ టిఎల్ భూమి అని అక్కడ పాతిన బోర్డును సైతం తొలగించి నిర్మాణాలు చేపట్టారు. వాటిని సైతం లెక్కచేయకుండా నాయకులు ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తున్నారని అన్నారు. చెరువు శిఖం భూమి కబ్జా చేసి భూమిని అమ్మి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అలాంటి భూమిని కొన్నవారు ఇబ్బందులకు గురవుతారని ప్రజలకు సూచించారు.శిఖం భూమిలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఉండవని,స్థానిక ప్రజలు గ్రహించి,అధికారుల ద్వారా సమాచారం తీసుకొని భూమిని కొనుగోలు చేయాలన్నారు. శిఖం భూమిలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

## విజయవంతమైన అయ్యప్ప స్వామి దర్శనం



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 05) కేరళ రాష్ట్రం శబరిమలలో నెలకొన్న అయ్యప్ప స్వామి దర్శనం విజయవంతం అయిందని మీగడ చెన్నకేశ్వర్ తెలిపారు. అయ్యప్పస్వామి మాలాధారణ 18 వసంతాలు పూర్తి చేసి దిగ్విజయంగా స్వామి దర్శనం చేసుకున్నట్లు తెలిపారు. శబరిమలలో 18 మెట్లు ఎక్కి స్వామివారిని దర్శనం చేసుకుని కొబ్బరి చెట్టును తంత్రిస్వామి చే అభిషేకం చేయించారు. కుమార్ గురు స్వామి, ఎం. రవీందర్ గురు స్వామి, పి. సత్యనారాయణ గురు స్వామి, డి. విజయ్ కుమార్ గురు స్వామిలతో కలిసి చెన్నకేశ్వర్ గురుస్వామి కుమారుడు ఎం అభినయ్ తో కలిసి కొబ్బరి చెట్టును అయ్యప్ప సన్నిధానంలో నాటారు.

## దెబ్బడగూడలో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతలు



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 05): అయోధ్య రామయ్య అక్షింతలు ఇంటింటికి పంపిణీ చేశారు.ఇంటికి తీసుకొస్తున్న సందర్భంగా మహిళలు మంగళహారతి తో స్వాగతం పలికారు. ఇచ్చిన అక్షింతలను శుభకార్యాలకు వాడుకోవాలని 5 వందల సంవత్సరాల కళ నెరవేరిన సందర్భంగా ప్రతి ఇంటిలో 5 దీపాలను వెలిగించాలని చెప్పడంతోపాటు, శ్రీరాముడి జీవితం అందరికీ ఆదర్శం అని, ప్రజలందరి ఆరాధ్య దైవం శ్రీరాముడు అని, ప్రజలందరూ దీపావళి పండగ ఘనంగా జరుపుకోవాలని అన్నారు. ఈనెల 22 న జరగబోయే అయోధ్యలో శ్రీరాముని విగ్రహం ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఉంటుంది కావున ప్రజలందరూ సామూహికంగా వీక్షించాలని, ప్రతి ఒక్కరూ అయోధ్య శ్రీరాముడి దర్శనం చేసుకోవాలని కోరారు. శ్రీరామ భక్తులు శ్రీరామ జయ రామ జయజయ రామ అంటూ ప్రతి ఇంటికి వెళ్లి అక్షింతలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బండ నర్సిహ,, మొటే జంగయ్య, బండ రామస్వామి, దార్యంగుల సురేష్,బద్క శ్రీను,దేవోజు శ్రీనివాస్, బండ జంగయ్య, బండ అయిలయ్య, బండ మహేష్, ద్యారంగుల రామకృష్ణ, వరికుప్పల శ్రీకాంత్, నీలం శ్రీకాంత్,కర్రే అరవింద్, అక్కనెపల్లి నవీన్ , రాజు, బద్క మహిపాల్, వస్పరి శ్రీను, బండ సతీష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను సన్మానించిన మండల అధికారులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 5 : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డిని, అమనగల్లు ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిని సీడీపీఓ సక్కుబాయి శుక్రవారం హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అదేవిధంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు జయమ్మ, కవిత, సరళ, దేవి, మమత, తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కార్యాలయ భవనానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 5 : ఆమనగల్ మండల కేంద్రంలో నూతన ఎక్సైజ్ ప్రొహిబిషన్ కార్యాలయ భవన నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు కృాఎషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు శుక్రవారం ఆమనగల్లు మండల కేంద్రానికి వచ్చిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డినీ ఆమనగల్లు ఎక్సైజ్ సీఐ బద్య నాద్ చౌహన్, ఎక్సైజ్ సిబ్బంది పూల బొకే అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆమనగల్లు పట్టణంలోనీ సర్వే నెంబరు 14 29 లో పెట్రోల్ బంక్ సమీపంలో ఎక్సైజ్ కార్యాలయానికి గతంలో 9 గంటల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందని ఎమ్మెల్యే నారాయణరెడ్డి కి సీఐ బద్య నాద్ చౌహాన్ తెలిపారు. ఆ స్థలంలో నూతనంగా కార్యాలయ భవనాన్ని నిర్మించాలని కోరారు. అదేవిధంగా అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేసినట్లు సిఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయమై ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరుకు కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు సిఐ వెంకటేశ్వర్లు ఎక్సైజ్ శాఖ పోలీసు సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు ప్రతినెల సమయానుకూలంగా నిత్యావసర సరుకులు అందజేయాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 5 : మండలంలోని చింతలపల్లి గ్రామపంచాయతీలో నూతనంగా మంజూరైన రేషన్ షాపు ను శుక్రవారం సర్పంచ్ మంజుల యాదయ్య ప్రారంభించారు. ఇటీవల నూతనంగా డీలర్ల ఎంపిక జరిగింది. డీలర్ కొప్పు అశోక్ చౌక ధర దుకాణాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న నిత్యవసర సరుకులు ప్రతినెల సమయాను కూలంగా వినియోగదారులకు అందించి గ్రామస్తుల మన్నలను పొందాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య, గండికోట శంకర్, వెంకట్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## 7వ తేదిన ఉచిత మోగా హెల్త్ క్యాంప్




మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 05)ః మణికొండ మున్సిపల్లోని ఈ నెల 7వ తేది ఆదివారం పైప్లైన్ రోడ్లో గల పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న ప్రభుత్వ ప్రైమరి స్కూల్లో వీ ఆర్ ఫర్ యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో ఉచిత మోగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తున్నామని ట్రస్టు సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హెల్త్ క్యాంపులో ఉచితంగా మందులు నోయల్ ఫార్మా అందెలక్ష్మణ్రావు, నరేష్ పవర్ల ఆర్థిక సాయంతో నడుస్తుందని అన్నారు. ఈ హెల్త్ సెంటర్లో డయాబెటిస్, గైనకాలజీ, డెర్మాటాలజీకి సంబంధించిన పలు రకాల డాక్టర్లు తమ సేవలను అందిస్తారని నిరుపేద లకు ఇది ఎంతో గొప్ప అవకాశం అని ప్రతి ఒక్కరు పాల్గొని సద్వినియోగం చేయాలని వారు కొరారు.

## ప్రజాపాలనతో ఎంతో మేలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 05)ః ప్రజా పాలనతో ఎంతో మేలు జరుగుతుందని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపల్లోని ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా పుప్పాలగూడ లక్ష్మీనర సింహ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వైస్ చైర్మన్ నరేందర్రెడ్డి, కమిషనర్ పాల్గుణకుమార్, మాజీ ఎంపిటీసి రాఘవరెడ్డి పాల్గొని ధరఖాస్తులు స్వీకరించారు.

## అయ్యప్ప స్వామి పడిపూజలో పాల్గొన్న కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి05):పహాడీ షరీఫ్ లో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి దీవెనలు పొందారు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి.ఈ కార్యక్రమంలో ఆయనతో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఉపసర్పంచ్ షేక్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# 57 టీంలతో ప్రజా పాలన దరఖాస్తులను వెబ్ సైట్‌లో నమోదు

***మొదటిపేజీ తరువాయి...*** అన్ని మండల కేంద్రాలలో సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతిరోజు రెండు షిఫ్టులలో 10 మంది చొప్పున టాటా ఎంట్రీ చేయాల్సి ఉంటుందన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టాలని, ఒక్క టీం ప్రతి రోజు వెయ్యి దరఖాస్తులను అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులన్నింటిని ఈనెల 17 వరకు పూర్తి చేయాలని సూచించారు. ఆధార్, రేషన్ కార్డు, సెల్ నంబర్లను పూర్తి జాగ్రత్తతో తప్పులు లేకుండా నమోదు చేయాలని అన్నారు. ఆన్ లైన్ లో ఒక దరఖాస్తు అప్లోడ్ చేసేందుకు ఐదు రూపాయలు చొప్పున చెల్లించడం జరుగుతుందని, పనిచేసే వారందరికీ అక్కడే భోజనం, నీటి సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఎంట్రీ చేసిన దరఖాస్తులు ఒక్కటి కూడా గల్లంతు కాకుండా పూర్తి జాగ్రత్త వహించి భద్రపరచాలన్నారు. దరఖాస్తు నమోదు చేసిన తర్వాత వచ్చే యూనిక్ నంబర్ ను రెడ్ పెన్నుతో దరఖాస్తు పై భాగంల రాసి పై దరఖాస్తు చివరి భాగంలో ఎంట్రీ చేసిన ఆపరేటర్ పేరు సంతకం చేయాలని సూచించారు. ఈరోజు మధ్యాహ్నం నుండి పనులు ప్రారంభించాలని అన్ని సెంటర్లలో అవసరమైన స్పీడ్ గా పనులు పూర్తి చేసేందుకు ఇంటర్నెట్ సదుపాయంతో పాటు



నిరంతర విద్యుత్తు సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. పనులన్నింటినీ నాణ్యతతో వేగవంతంగా గడువులుగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పారదర్శకంగా పనులు పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ డాటా ఆధారంగానే లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతుందన్నారు. అనంతరం డాటా ఎంట్రీ ఆపరేటర్ల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా పంచాయతీ అధికారితరుణ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీ పథకాల అర్జీలకు నేడే చివరి అవకాశం

***మొదటిపేజీ తరువాయి...*** మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః మేడ్చల్ మండల పరిధిలో ఇప్పటికే లక్షల్లో దరఖాస్తులు అందాయి. వీటిలో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఆరు గ్యారంటీల వర్తింపునకు రేషన్ కార్డుతో పాటు ఆధార్ కార్డు కీలకంగా మారాయి. గతంలో ఎప్పుడో తీసుకున్న ఆధార్ కార్డులు కావడం, ఆ తర్వాత వాటిని అప్డేట్ చేయకపోవడంతో మార్పులు, చేర్పులు అత్యవసరమయ్యాయి. మరోవైపు రేషన్ కార్డు కోసం బీపీఎల్ గుర్తింపునకు వార్షిక ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిఅయింది. ఫలితంగా మీ సేవ కేంద్రాలకు జనం తాకిడి పెరిగింది. ప్రజాపాలన కేంద్రాల వద్ద దరఖాస్తు స్వీకరణ కౌంటర్ల వద్ద కంటే ఆధార్, మీ సేవ కేంద్రాలకు జనం పోటెత్తారు.

**అన్నింటికీ ఆధార్ కార్డే కీలకం:**

ఆరు గ్యారంటీల్లోని మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నెలా రూ.2500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాల వర్తింపునకు దరఖాస్తులో కచ్చితంగా ఆధార్ కార్డునంబరు కీలకమైంది. నగరంలో అద్దె ఇళ్లలో ఉండే వారితో పాటు వలస వచ్చిన వారు ఆధార్ ప్రస్తుత చిరునామా అప్డేట్ చేసుకోలేదు. ఇప్పటికీ చాలామంది ఆధార్ కార్డులపై పాత అడ్రస్లు ఉన్నాయి. కొత్త అడ్రస్ల మార్పిడి ఆరు గ్యారంటీల పథకాల వర్తింపు అడ్డంకి కాకపోయినా క్షేత్రస్థాయి పరిశీలనలో కొంత సమస్య ఏర్పడే అవకాశం ఉండటంతో ముందు జాగ్రత్తగా మార్పులు, చేర్పులు చేసుకునేందుకు ప్రజలు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మరో వైపు పెళ్లిచేసుకుని అత్తవారింటికి వచ్చి ఏళ్లు గడిచినా, అడ్రస్ మార్చుకోకపోవడం ద్వారా ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బంది తలెత్తుతోంది. దీంతో ఆధార్లో అడ్రస్ మార్చుకొని ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఆధార్ సెంటర్ల వద్ద కొత్త దంపతులే అధికంగా కనిపిస్తున్నారు.

**మళ్లీ 4 నెలల తర్వాత అవకాశంః జే.పద్మావతి, మండల అభివృద్ధి అధికారిణి**

ప్రస్తుతం ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోలేని వారు కంగారుపడొద్దని.. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని మేడ్చల్ మండల అభివృద్ధి అధికారిణి పద్మావతి తెలిపారు. మళ్లీ తిరిగి 4 నెలల తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి 4 నెలలకు ఒకసారి ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకునేలా అవకాశం కల్పిస్తామని వివరించారు. అర్హులందరికీ ఆరు గ్యారంటీలను అందజేస్తామని తెలిపారు.

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 05): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తుల స్వీకరణ ఉమ్మడి మండలం వ్యాప్తంగా సజావుగా కొనసాగుతుంది. మండలంలోని చౌదరిగూడ గ్రామంలో పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో శుక్రవారం మేడ్చల్ నియోజవకర్గ కాంగ్రెస్ పార్టీ ఓబీసి సెల్ కన్వీనర్ బండ్లగూడ నాగేష్‌గౌడ్ పాల్గొని అధికారులతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

# 500 గ్రాముల గంజాయి పట్టివేత



వికారాబాద్ రూరల్, మేజర్ నూస్ (జనవరి 05)ః 500 గ్రాముల ఎండు గంజాయి పట్టు బడ్డం జరిగిందని వికారాబాద్ జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్చార్జి ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ తెలిపారు. బంట్వారం స్థానిక పోలీసులు కలిసి కర్ణాటక నుండి ద్విచక్ర వాహనం పైన ఇద్దరు వ్యక్తులు గంజాయితో తొరుమామిడి గ్రామం వైపు వస్తున్నారనే పక్కా సమాచా రంతో బండమీదిపల్లి గేట్ సమీపంలో వాళ్లని అడ్డుకొని తనిఖీ చేయగా వారి వద్ద 500 గ్రాముల ఎండు గంజాయి లభించిం దన్నారు. గంజాయిని మరియు ఇద్దరు వ్యక్తులను, ద్విచక్ర వాహనంను అదుపులోకి తీసుకుకున్నట్లు తెలిపారు.

# సర్కార్ భూముల కబ్జాలపై రెవెన్యూ అధికారుల కన్నెర్ర

***మొదటిపేజీ తరువాయి...***



గత కొంతకాలంగా నాగారం, ధమ్మాయిగూడ మున్సిపల్ లోని కుందన్ పల్లి, చిర్యాల్, తిమ్మాయిపల్లిలలో ప్రభుత్వ భూ కబ్జాలు, ఇండ్ల నిర్మాణలపై ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. ఈమేరకు కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ రెవెన్యూ బృందం శుక్రవారం పోలీస్ అధికారులు సహకారంతో ఉదయం నుండే అక్రమ ఇండ్ల నిర్మాణాల కూల్చివేతలకు ప్రణాళిక చేసుకున్నారు. ఉమ్మడి మండలంలోని మున్సిపల్, గ్రామాల్లో ప్రభుత్వ భూమి కబ్జా చేస్తూ నిర్మించిన సుమారు 40 పైగా ఇళ్లను రెవెన్యూ సిబ్బంది జేసీబీలతో అధికారులు కూల్చివేశారు. అందులో నాగారం లో సర్వే నంబర్ 84 పార్ట్‌లో 15 ఇళ్ళు, దమ్మాయిగూడ మున్సిపల్ లోని కుందన్ పల్లి రెవెన్యూలో 15 నిర్మాణాలు, చీర్యాల సర్వే నెంబరు 225లో సుమారు 17 అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. ఇంకా తిమ్మాయి పల్లి, అంకిరెడ్డి పల్లి, రాంపల్లి, కీసర, భోగారం, కీసర గుట్ట, యాద్గార్ పల్లి గ్రామాల్లో అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారని మా దృష్టికి వస్తున్నాయని వాటంనింటిని గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు. అక్రమార్కులు ఎంతటి వారైనా చట్టవ్యతిరేకమైన అక్రమ నిర్మాణాలు చేస్తే సహించేది లేదని మండల తహశీల్దార్ అశోక్ కుమార్ అక్రమార్కులను హెచ్చరించారు. కూల్చివేతల కార్యక్రమంలో ఆర్ ఐ కిషోర్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ మంత్రి మల్లారెడ్డికి నూతన శుభాకాంక్షలు ఎంసిపల్లి బిఆర్ఎస్ నాయకులు



మేడ్చల్‌జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05)ః మాజీ మంత్రి చామకూర మల్లా రెడ్డి కి ఎంసి పల్లి మండల టీఆరెస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఎంసీ పల్లి టిఆర్ఎస్ నాయకులు నూతన శుభాకాంక్షలు తెలుపుతూ... వారిని శాలువాతో సత్కరించి, పూల గుచాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మల్లరెడ్డిని కలిసిన వారిలో పొన్నాల గ్రామ డ్రైవర్ ల యూనియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, మద్దుల శ్రీనివాస్ రెడ్డి, మురళి గౌడ్, ఎంసిపల్లి సర్పంచ్ జామురవి, లింగాపూర్ గోపి దిరావత్ తదితరులు పాల్గొన్నారు.

# కుల్కచర్ల ప్రధాన చౌరస్తాలో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలి



వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః కుల్కచర్ల మండలం ప్రధాన చౌరస్తాలో ఐమాక్స్ ఏర్పాటు చేయాలని వార్డు సభ్యులు మోత్కూర్ వెంకటేష్, కాటన్‌పల్లి మహిపాల్, గ్రామస్తులు ఆంజనేయులు, కృష్ణరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నో రోజులుగా హైమక్స్ లైట్ లు లేక ప్రజలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. త్వరగా స్పందించి సమస్య పరిష్కరించాలన్నారు.

# గడపగడపకి శ్రీరాముని అక్షింతలు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05)ః ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతలు అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ఆహ్వానం మేరకు శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోనీ ప్రతి ఇంటికి వెళ్లి శ్రీరామ స్పర్శ అక్షింతలు పంపిణీ చేశారు. శ్రీరామ జన్మభూమి కరపత్రం, డోర్ స్టిక్కర్, శ్రీరాముని చిత్రపటం అందజేయడం జరిగింది. ఈనెల 22 నాడు అయోధ్యలో జరుగు శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా దీపావళి పర్వదినం జరుపుకోవాలని అదేవిధంగా 22 వ తేదీన సాయంత్రం ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలని భక్తులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో రామ భక్తులు గాదె మహిపాల్ ముదిరాజ్, చెనిమిల్ల చంద్ర లింగం, గుడాల వెంకటేష్,కూర సంగయ్య, గాదె అంజనేయులు,చాపల లాలు, ఆవుసుల కృష్ణ చారి, గుడాల మణికంఠ, శ్రీకాంత్, రాంరెడ్డి, చంద్రకాంత్, రాహుల్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



# కడ్తాల్ నర్సరీలో 11వేల మొక్కల పెంపకమే లక్ష్యంగా ఏర్పాట్లు పూర్తి

▶▶ గత ఐదేండ్లలో హరితాహారం ద్వారా 80వేల పైచిలుకు మొక్కలు పెంచి నాటించాం

▶▶ పచ్చదనం, పారిశుధ్య నిర్వాహణలో కడ్తాల్ జి.పి ముందంజ : సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 05):పచ్చదనం పెంపు, పారిశుధ్య నిర్వాహణలో కడ్తాల్ గ్రామపంచాయతి జిల్లాలోనే అగ్రగామిగా ఉన్నట్లు కడ్తాల్ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. ప్రజలు, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గడిచిన ఐదేండ్ల కాలంలో 80వేల పైచిలుకు మొక్కలు పెంచి హరితాహారం కార్యక్రమంలో భాగంగా నాటించడం చేసినట్లు ఆయన వివరించారు. హరితాహారం - 2024 లో భాగంగా కడ్తాల్ గ్రామపంచాయతిలో ఏర్పాటుచేసిన నర్సరీని శుక్రవారం పంచాయతి కార్యదర్శి రాఘవేందర్‌తో కలిసి సర్పంచ్ లక్ష్మినర్సింహ్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి పలు సూచనలిచ్చి మాట్లాడుతూ హరితాహారంలో నాటిన మొక్కలకు ప్రత్యేకసిబ్బంది ద్వారా నీటిని అందించడంతో పాటు మూగజీవాల భారినపడకుండ కంటికి రెప్పలా సంరక్షిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా హరితాహారం మొక్కలు ధ్వంసం చేసినట్లు గుర్తిస్తే పంచాయతిరాజ్ చట్టం 2018ను అనుసరించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తమ గ్రామపంచాయతీ పరిధిలో హరితాహారం-2024లో భాగంగా 11వేల మొక్కల పెంపకానికి అవసరమైన నర్సరీ ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వివరించారు. ఈ యేడాది పెంచే మొక్కల్లో జామ, ఉసిరి, మామిడి వంటి పండ్ల మొక్కలతో పాటు టేకు, కానుగ, గులాబీ, తులసి, మందార, కరివేపాకు, వేప, నీలగిరి తదితర మొక్కలను పెంచనున్నట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. అదే విధంగా తమ గ్రామపంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం అహ్లాదకరమైన వాతావరణంలో ఉండి ప్రజలకు ఉదయపు నడకకు ఎంతగానో ఉపయోగపడుతున్నట్లు వివరించారు.

# యాచారం అయ్యప్ప ఆలయంలో ఘనంగా పడి పూజ

▶▶ అయ్యప్పకు ప్రత్యేక పూజలు ▶▶ స్వాములు పాడిన భక్తి. భజన గీతాలతో మారుమోగిన ప్రాంగణం ▶▶ స్వాములకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం ▶▶ కరోన పూర్తిగా అంతమైపోవాలి... ప్రజలు సుఖశాంతులతో జీవించాలి ▶▶ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష



యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 05) : యాచారం మండల కేంద్రము అయ్యప్ప ఆలయంలో పగిడి పూజ కార్యక్రమాన్ని ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భాష ఆధ్వర్యంలో ఘనంగా అంగరంగ వైభవంగా జరిగింది. శుక్రవారం అనంతరం గురు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు. స్వామివారికి వేదమంత్రాలతో అర్చన. పంచామృాఎతంతో అభిషేకాన్ని నిర్వహించారు. అయ్యప్ప స్వాములు పాడిన భక్తి. కళాకారులతో భజన గీతాలు ఆలయం ప్రాంగణంలో ఆకట్టుకున్నాయి. స్వాములకు మరియు పూజకు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వాములు ప్రతి ఒక్కరు వచ్చి భిక్షాటన స్వీకరించారు. ప్రతి సంవత్సరం అయ్యప్ప పూజ చేయడంతో ప్రజలకు మంచి జరుగుతుందని ఆ శాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం కరోనా పూర్తిగా అంతమైపోవాలని అన్నారు. ప్రజలు సుఖశాంతులతో జీవించాలని స్వామివారిని యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య భాష కోరుకున్నారు. స్వామి వారి పూజలో వివిధ రాష్ట్ర పార్టీ నేతలు. జిల్లా నేతలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. యాచారం



సీఐ సైదయ్యకు. ఎస్సై వెంకటరమణకు శాలువతో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పల్ భాస్కర్. మాజీ ఎంపీపీ జ్యోతి శ్రీనివాస్ నాయక్. మార్కెట్ డైరెక్టర్ ఆడాల గణేష్. వెంకట్ రెడ్డి. మారోజు శ్రీనివాస్ చారి. డాక్టర్ సంతోష్ రెడ్డి. సర్పంచులు. ఎంపీటీసీలు అధికారులు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

## - ఆకట్టుకున్న విద్యార్థుల విద్యాబోధన



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 05) : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో శుక్రవారం పాధ్యాయుల సమక్షంలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలను బోధించారు. ప్రధానోపాధ్యాయులుగా జితేందర్, ఏర్పుల బిందు, కలెక్టరుగా అర్చన, డీఈవోగా పవన్ రెడ్డి, డిప్యూటి డీఈవోగా స్పందన, ఎంఈవోగా పావని, ఎస్ఎంసీ చైర్మెన్ గా గణేష్ వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయులు నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ బోధన నైపుణ్యాన్ని చాలా చక్కగా ప్రదర్శించారని, వారి బాధ్యతను గుర్తెరిగి పాల్గొన్నట్లు కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్‌కు దీటుగా చదువులు ఉన్నాయన్నారు. చదువుతో పాటు ఆటపాటలు, అన్ని రంగాల్లో శిక్షణ ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కోఆప్షన్ సభ్యులు అశ్వాల బాల్‌రాజ్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు సలీమ్ ఖాన్, తుల్జారాం, జగన్, నారాయణ రెడ్డి, రాజమల్లయ్య, కేశవరావు, రాఘవేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఛలో పార్లమెంట్‌ను విజయవంతం చేయాలి

**-ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు అరుణ్‌కుమార్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 5) : ఉచిత విద్య, ఉపాధి కల్పనకై ఈనెల 12న ఛలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షకార్యదర్శులు బేగరి అరుణ్‌కుమార్, శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో ఛలో పార్లమెంట్ వాల్ పోస్టర్‌ను అవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం విద్యరంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు అందరికి ఉచిత విద్య, ఉపాధి కల్పించాలని ఈనెల 12న ఛలో పార్లమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగాన్ని 3శాతమే నిధులు కేటాయిస్తున్నారని మండిపడ్డారు. ఈ బడ్జెట్ సమావేశంలో విద్యారంగానికి కనీసం 20శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఏడాదికి 10లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు మాణిక్యం, చారి, విష్ణువర్దన్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# నేడు నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 5) : ఈనెల 6న జాతీయ స్థాయిలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నానిభానుప్రసాద్ మాదిగ తెలిపారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జనవరి 6న గుంటూర్ జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో మాదిగ విద్యార్థి సమాఖ్య జాతీయ మహాసభకు ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ అనుమతి నిరాకరించారని, అందుకు జనవరి 6న జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల, యూనివర్సిటీల ఎదుట ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యల్లో మహాధర్నాలు నిర్వహించాలని తెలిపారు.

# ఇద్దరమ్మాయిలు అదృశ్యం

**అమ్మాయిల ఆచూకీ చెప్పండి.ని..బాలాపూర్ పోలీసులకు ఫిర్యాదు**





బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 05); ఇద్దర మ్మాయిలు ఆచూకీ తెలియకపోవడంతో అస్మా బేగం బాలాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మా అమ్మాయి రజియా బేగం ( 16) ఆమెతో పాటు నా అక్క కూతురు సుమియా బేగం(13) ఈనెల 4వ తేదీ నుండి కనిపించడం లేదు ఇద్దరినీ మారియం కాలనీలో నేను పనిచేసిన ఇంటి ఓనర్ అగు రుకియా బేగం వద్ద నుండి వేతనం డబ్బులు తెమ్మని పంపడంతో అక్కడికి వెళ్లి డబ్బులు తీసుకుని ఇంటికి రాలేదని ఆస్మా బేగం బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఫిర్యాదు చేశారు. పనిచేసిన ఇంటి ఓనర్ ను అడగగా తన వద్దకు వచ్చి డబ్బులు తీసుకుని వెళ్లారని చెప్పారని అనంతరం చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో అడిగిన ఆచూకీ లభించలేదని తెలిపారు. సుమియా బేగం ఇంటి నుండి బయలుదేరే సమయంలో తనతో పాటు తన వస్తువులు కలిగిన బ్యాగును తీసుకువెళ్లడం జరిగిందని, గతంలో కూడా సుమియా బేగం వెంటనే ఇంటి నుండి వెళ్లి తిరిగి నాలుగు రోజుల తర్వాత ఇంటికి వచ్చిందని మేము ఇద్దరు పిల్లల ఆచూకీ తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆస్మా బేగం పేర్కొన్నారు. బాలాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పార్టీలకతీతంగా గ్యారెంటీ పథకాలు అందిస్తాం

● అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



కోటపల్లి ప్రజా పాలనలో భాగంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

కోటపల్లి మేజర్ న్యూస్ (జనవరి 05): ఎక్కడ అవినీతి లేకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అర్హులందరికీ అందించడమే తమ లక్ష్యం అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కోటపల్లి మండలంలోని లింగంపల్లి లో నిర్వహించిన ప్రజా పాలనకు హాజరైన అనంతరం కోటిపల్లి మండల కేంద్రంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడికి అండగా నిలుస్తుందని.. ప్రతి పేదవాడిని అభివృద్ధి చేసే దిశగా ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను అమలు పరిచేందుకు గ్రామాల్లో ప్రజల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలకు పథకాలను పారదర్శకంగా నిర్వహించి అందించేందుకు అధికారులకు సూచనలు చేయడం జరిగిందన్నారు. ప్రతి పేదోడికి పథకాలతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కోటపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు 11, రేషన్ కార్డుకు రెండు, మరో రెండు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన సంకు విజయమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కును అందించారు.

**దరఖాస్తులు అందించేందుకు కిక్కిరిసిన జనం...**

శుక్రవారం కోటపల్లి మండల కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కౌంటర్లు దగ్గర దగ్గరగా ఉండడంతో జనాలు నానా ఇబ్బందులు పడుతూ దరఖాస్తులను చేసుకున్నారు. ఏర్పాటు చేసిన 11 కౌంటర్లు దగ్గర దగ్గరగా కాకుండా విడివిడిగా పెట్టి ఉంటే జనాలకు సులభతరంగా ఉండేదని పలువురు మాట్లాడుకున్నారు. కోటపల్లి మండల కేంద్రం లో జనాభా ఎక్కువగా ఉందని తెలిసినా అధికారులు దగ్గర దగ్గర కౌంటర్లు వేయడంతో జనాలు దరఖాస్తులు చేసుకునేందుకు నానా తండాలు పడ్డారు. ఈ కార్యక్రమంలో కోటపల్లి స్థానిక సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, పెద్దమల్లి జడ్పిటిసి ధారాసింగ్, మాజీ జెడ్పిటిసి అంజయ్య, నాయకులు సంగయ్య, మైపాల్ రెడ్డి, , జ్ఞానేశ్వర్ బందెయ్య, శివానందం, ఆయా శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే



కౌంటర్లు దగ్గరగా పెట్టడంతో దరఖాస్తులు అందించేందుకు ఇబ్బందులు పడ్డ జనం

## సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

● తాండూరు మండల ప్రత్యేకాధికారి డా. చక్రపాణి
● ఎల్మకన్నెలో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05): సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తాండూరు మండల ప్రత్యేకాధికారి డా. చక్రపాణి అన్నారు. శుక్రవారం తాండూరు మండలం ఎల్మకన్నె గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆకుల నాగమణి, ఎంపీటీసీ సంగీత కృష్ణల ఆధ్వర్యంలో ప్రజాపాలన, అభయ హస్తం కింద ఆరు గ్యారెంటీల పథకాలకు దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాధికారి డా. చక్రపాణి, తహసీల్దార్ తారాసింగ్,ఎంపీఓ రతన్ సింగ్, ఏఓ రజిత, పంచాయతీ కార్యదర్శి విశ్వనాథ్, లాలప్ప, ఆనంద్ రావుతో పాటు పలుశాఖల అధికారులు హాజరై దరఖాస్తులు స్వీకరించారు. ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ నాగమణి, ప్రత్యేకాధికారి డా. చక్రపాణిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కసద్వినియోగం చేసుకోవాలని కోరారు. దరఖాస్తులు అందించేందుకు అర్హులైన లబ్ధిదారులు పలు సంక్షేమ పథకాలకు పెద్ద ఎత్తున దరఖాస్తులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్, నేతలు వెంకట్ రెడ్డి, శివరాం, మహిపాల్, ఆకుల జగదీశ్వర్, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే పేదలకు శ్రీరామ రక్ష

● గ్రామ సర్పంచులు కౌసల్య, దశరథ్
● దరఖాస్తులు స్వీకరించిన ఎంపీడీఓ సుదర్శన్ రెడ్డి



తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05): సంక్షేమ పథకాలకే పేదలకు శ్రీరామ రక్షగా నిలుస్తాయని తాండూరు మండలం ఉద్దండాపూర్ గ్రామ సర్పంచ్ కౌసల్యనర్సింలు, గుండ్ల మడుగు తాండా సర్పంచ్ దశరథ్ రాథోడ్ అన్నారు. శుక్రవారం గ్రామాల్లో ప్రజా పాలన అభయ హస్తం కింద తాండూరు ఎంపీడీఓ సుదర్శన్ రెడ్డిసమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలనలో భాగంగా అభయ -హస్తం కింద ఆరు గ్యారెంటీ పథకాలను పొందేందుకు దరఖాస్తులు అందించాలని అన్నారు. పేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేవస్తుందన్నారు. ఈ పథకాల అమలు తో అన్ని వర్గాలకు కొండంత అండ లభిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలను అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అశోక్, బాలరాజ్, ఫక్రోద్దీన్, అమరేశ్వరి, ప్రవీణ, భవానీ, పలు శాఖల అధికారులు, నేతలు నర్సింలు, ఉపసర్పంచ్, మాజీసర్పంచ్ కేశవరావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకునేందుకే ఆరు గ్యారెంటీలు

● కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది చేసి చూపిస్తుంది
● డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ రవీందర్ గౌడ్
● సిరిగిరిపేట్లో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ



ధరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం.

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05): పేదలను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రవేశ పెట్టిందని డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్ రవిమందర్ గౌడ్ అన్నారు. శుక్రవారం తాండూరు మండలం సిరిగిరిపేట్ గ్రామంలో గ్రామ సర్పంచ్ రావుల రాధిక అంబ్రేష్, ఎంపీటీసీ సుశీలమ్మ వెంకటేష్ ల ఆధ్వర్యంలోప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవీందర్ గౌడ్, తహసీల్దార్ తారాసింగ్తో పాటు హాజరై అధికారులతో కలిసి దరఖాస్తులనుస్వీకరించారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని,సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన వెంటనే అమలు చేసేందుకు మంత్రులు, అధికారులు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలను ఆదుకునేందుకు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుని లబ్ధిపొందాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో తాండూరు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకుకృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేతలు వెంకటేష్, అంబ్రేష్. తడకల వెంకటప్ప, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, నేతలు, అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలి

★ కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి



టోర్నమెంట్ ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05): యువత క్రీడల పట్ల ఆసక్తి కలిగి ఉండాలని కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను వెలికి తీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రతి ఒక్కరు గెలుపు ఓటములు సహజంగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రాములు, కాంగ్రెస్ నాయకులు బాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, బచ్చిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, టోర్నమెంట్ నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేస్తున్న కుమ్మరి స్వామి

## తాండూరు మార్కెట్ కమిటీ పాలక వర్గం సమావేశం నేడే



తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 05): తాండూరు లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గం సమావేశం నేడు శనివారం నాడు జరుగనుంది మార్కెట్ కమిటీ చేర్మన్ శ్రీమతి వీణా శ్రీనివాస్ చారి అధ్యక్షత న సమావేశం జరుగనుంది ఇందుకు సంబంధించి సమావేశం గురించి అందరి డైరెక్టర్స్ కు సమాచారం ఇచ్చారు. మార్కెట్ కమిటీ అభివృద్ధి తదితర. అంశాల గురించి చర్చించనున్నారు. ఈ మార్కెట్ కమిటీ కి కొత్తగా పాలక వర్గం ఏర్పడిన తర్వాత ఇది రెండవ సమావేశం జరుగనుంది.

# బడంగ్‌పేట్, మీర్‌పేట్ కార్పొరేషన్‌లో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

- లబ్ధిదారులకి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు
- ఎంఎంసీ,బిఎంసిలో 102 మంది లబ్ధిదారులు
- కెసిఆర్ సంక్షేమ పథకాలను కొనసాగించాలి సబితా ఇంద్రారెడ్డి







బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 05); బడంగ్ పేట్ , మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో దాదాపు 102 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పంపిణీ చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి షాద్ ముబా రక్ చెక్కులను(58+44) దాదాపు 102 మందికి మాజీ విద్యా శాఖ మంత్రి స్థానిక ప్రస్తుత ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ.... దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆడబిడ్డల పెళ్ళిళ్లకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లతో అండగా ఉన్నారని ఆమె అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ పథకానికి తులం బంగారంతో కలిపి ఇస్తామని ప్రకటించారని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగానే సంక్షేమ కార్యక్రమాలను కుల మత రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికీ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. అదేవిధంగా నూతన జంటలకు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్దే ద్వేయంగా ముందుకు సాగుతామన్నారు. బి ఎం సి, ఎం ఎం సి మున్సిపాలిటీల పలు డివిజన్ పరిధిలో దాదాపు కల్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు 102 మందికి, నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కెసిఆర్ సంక్షేమ పథకాలను నిరుపేదలకు ఎల్లవేళలా కొనసాగించాలని సబితా ఇంద్రారెడ్డి ప్రస్తుత ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఎం సి, ఎం ఎం సి డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కమిషనర్ సుమన్ రావు, మేనేజర్ నాగేష్, కమిషనర్ వాణి రెడ్డి, ఆర్ ఓ అంజన్ రెడ్డి, కార్పొరేషన్ అధికారులు, ఫ్లోర్ లీడర్లు సూర్ణ గంటి అర్జున్, అర్కల భూపాల్ రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, కార్పొరేటర్లు సుక్క శివకుమార్, ఏనుగు రామ్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల నరసింహ, పసునూరి బిక్షపతి చారి, అక్కి మాధవి ఈశ్వర్ గౌడ్, రామ్ చందర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, అభిమానులు యువకులు మహిళలు లబ్ధిదారులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజలు భక్తిభావం పెంపొందించుకోవాలి

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మండలం పరిధిలో పలు కార్యక్రమాలకు శ్రీకారం
- అభిమాన నాయకుడిపై ప్రజల్లో ఆప్యాయత, ఆనందం





కేశంపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : ప్రజలంతా భక్తిభావం పెంపొందించుకోవాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని వేముల నర్వ గ్రామంలో కీర్తిశేషులు తుక్కుగూడ నారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు తుక్కుగూడ ఆనంద్ రెడ్డి నూతనంగా నిర్మించిన వేణు గోపాల స్వామి దేవాలయ ముఖ ద్వారాన్ని శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాపరెడ్డి. మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డి ,కేశంపేట్ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి,గ్రామ సర్పంచ్ మంజుల మల్లేష్‌లతో కలిసి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. కొత్తూరు మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, శ్రీధర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఏ ప్రకాష్ గౌడ్ కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

77 లక్షలతో ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవం

మండల కేంద్రం లోప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ తెలంగాణ ప్రభుత్వం విద్యకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మన ఊరు మనబడి పథకం కింద 52 లక్షలు 82,000 వేల రూపాయలు మరికొన్ని ఎన్ ఆర్ జి ఎస్ ద్వారా మొత్తం77 లక్షలు, మంజూరు చేసినట్లు వివరించారు.విద్యార్థులతో, అధ్యాపక బృందంతో కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి, సర్పంచ్ టి వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, శ్రీధర్ రెడ్డి ,మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, ఏ ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ దేవాలయంలో పూజలు

స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా విజయం సాధించి నందుకు సంగేనీ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మవారి మొక్కు తీర్చుకొని అమ్మవారికి పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూజ కార్యక్రమానికి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశం, శ్రీధర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ , కర్ణాకర్ రెడ్డి, గిరి యాదవ్ ,యూత్ కాంగ్రెస్ భాస్కర్ గౌడ్ ,పోమాలపల్లి ఉప సర్పంచ్ గిరి యాదవ్ ,పల్లె ఆనంద్, ఏ ప్రకాష్ గౌడ్ మైనార్టీ సెల్ ఇబ్రహీం ,బీసీ సెల్ రావుల పెంటయ్య, ఎస్సీ సెల్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.కొత్తపేటలో ఘనంగా అయ్యప్ప పడి పూజకొత్తపేట గ్రామంలో కీర్తిశేషులు శివలింగప్ప జ్ఞాపకార్థం కుమారులు జగదీశ్వరప్ప కుటుంబ సభ్యులు అయ్యప్ప పడిపూజ కార్యక్రమము అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి కేశపేట జడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి, కేశంపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం ,మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ ,శ్రీధర్ రెడ్డి ,కర్ణాకర్ రెడ్డి ,గిరి యాదవ్ భాస్కర్ గౌడ్ పోమాలపల్లి ఉపసర్పంచ్ రమేష్, పల్లె ఆనంద్, మండల్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఎ ప్రకాష్ గౌడ్ ,మైనార్టీ సెల్ ఇబ్రహీం , బీసీ సెల్ రావుల పెంటయ్య, ఎస్సీ సెల్ భాస్కర్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం బలి

- రోడ్లు,డ్రైనేజీ లీకేజీల కారణంతోనే ప్రమాదాలు
- వెంటనే సమస్యను పరిష్కరించాలి : కేఎల్ఆర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి05):గురువారం రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి అధికారుల నిర్లక్ష్యంతోనే జరిగిందని అన్నారు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి.జల్ పల్లి మున్సిపాలిటీ షాహీన్ నగర్ ఎర్రకుంట చౌరస్తాలో గురువారం ఓ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మరణించాడు. విషయం తెలుసుకున్న కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి శుక్రవారం ఆ ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.జల్ పల్లి మున్సిపాలిటీలో రోడ్లు డ్రైనేజీ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారన్నారు. మున్సిపాలిటీలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల నిర్లక్ష్యంతోనే నిండు ప్రాణం బలి అయిందని ఆరోపించారు. ఆ ప్రాంతాన్ని సందర్శించి,అక్కడి ప్రజలతో మాట్లాడి, వారు చెప్పిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అధికారులు స్పందించి రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులను చేపట్టారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ మాజీ ఉపసర్పంచ్ షేక్ జహంగీర్, జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ భారీ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మణికొండ మున్సిపల్‌లో వార్డు సదస్సు కార్యక్రమం



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 05): మణికొండ మున్సిపల్‌లోని 10వ వార్డులో ఏర్పాటుచేసిన వార్డు సదస్సు కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అదేవిధంగా మున్సిపల్‌లోని 13వ వార్డులో ప్రజాపాలన సెంటర్‌ను జిల్లా కలెక్టర్ కె.శశాంక్, మరియు అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్ పరిశీలించి అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ధరఖాస్తుల కంప్యూటరీకరణ సెంటర్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్‌లోని అన్ని వార్డులలో కలిపి శుక్రవారం అభయహస్తం కింద 904 దరఖాస్తులు, ఇతర అవసరాలకు 601 దరఖాస్తులు, మొత్తం 1505 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ. దివ్యజ్యోతి, ఎఈ సాయి మౌనిక, మేనేజర్ బిఎన్‌కె. రమేష్, కౌన్సిలర్స్ లక్ష్మీనారాయణ, సంగం శ్వేతకిరణ్, పెండ్యాల జ్యోతి మల్లేష్, కో అప్షన్ మెంబర్ తాజుద్దిన్, ఎలక్ట్రికల్ సిబ్బంది, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాముల వారి అక్షింతలు అందజేత



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 05): అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన శ్రీరాముని అక్షింతలు నేడు 4వ రోజు మణికొండ మున్సిపల్‌లోని లక్ష్మీనగర్ కాలనీలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ అక్షింతలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపిటీసి ఎమ్. రాఘవరెడ్డి, మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, లక్ష్మీ కాలనీ మాజీ అధ్యక్షులు మల్లిఖార్జున్, నాయకులు కె.నరసయ్యచారి, ఈ నర్సింగరావు, బి. బీరప్ప, సి. సుధాకర్‌గౌడ్, ఇందిరా, రంగనాయకమ్మ, లక్ష్మీనగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నంబర్ వన్ 420లు ఎవరైనా ఉన్నారంటే...

# అది కేసీఆర్ కుటుంబం మాత్రమే

- రాష్ట్రాన్ని తొమ్మిదిన్నర యేళ్లు దోచుకుని దాచుకున్నదీ కేసీఆర్ కుటుంబమే
- నెల రోజులు కాలేదు అప్పుడే విమర్శలా...?
- మాజీ మంత్రి మల్లారెడ్డి అవినీతి ఒక్కొక్కటి బయట పెడుతా
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05): తెలంగాణ రాష్ట్రం లో నంబర్ వన్ 420 ఎవరన్నా ఉన్నారంటే అది కేసీఆర్ కుటుంబమే అని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం వజ్రేష్ యాదవ్ జిల్లా మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని తొమ్మిదిన్నర యేళ్లు దోచుకున్న ఆయ్యా కొడుకులిద్దరూ దొంగలేనని, వారికి తోడు బావ, చెల్లెళ్ళు, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు ఉన్నారన్నారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజలు వారికి కర్రుకాల్చి వాత పెట్టినా ఇంకా బుద్ధి రాలేదని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తు పై 420 అని ముద్రించి, హామీల పేరుతో బిఆర్ఎస్ డాక్యుమెంట్ ను రిలీజ్ చేయడాన్ని వజ్రేష్ యాదవ్ ఖండిస్తూ, కాంగ్రెస్ పార్టీ అధికారానికి వచ్చి 30 రోజులు కూడా కాకముందే టిఆర్ఎస్ విమర్శలకు దిగటం పట్ల ప్రజలు టీఆరెస్ పార్టీని అసహించు కుంటూ దుమ్మెత్తి పోస్తున్నారని అన్నారు. రాష్ట్రాన్ని తొమ్మిదిన్నర యేళ్లు దోచుకుని, దాచుకున్నది ఎవరో , చెరువులు, కుంటలు పూడ్చింది ఎవరో ప్రజలకు తెలువనిది కాదని, అసలు అధికారానికి రాకముందు కేసీఆర్ కుటుంబం ఆస్తులు ఎన్ని..? ఇప్పుడు ఎన్ని ఉన్నవో ప్రజలకు చెబుతారా అని వజ్రేష్ నిలదీశారు. వాస్తవానికి దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని, దళిత కుటుంబాలకు మూడెకరాల భూములు ఇస్తామని, ఇంటింటికీ ఉద్యోగమిస్తామనీ, అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్ రూం కట్టిస్తామని, ప్రతి నియోజక వర్గానికి డిగ్రీ కళాశాల, ప్రతి మండలానికి జూనియర్ కాలేజీ, కేజీ నుంచి పీజీ దాకా పేదలకు విద్య అందిస్తానని, నిరుద్యోగులకు నిరుద్యోగ బృతి చెల్లిస్తామని టిఆర్ఎస్ హామీ ఇచ్చి, అమలు చేయకుండా మోసం చేసినందుకు గాను టిఆర్ఎస్సే ప్రజలకు క్షమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పదేళ్ల క్రితం మీ మాజీ మంత్రుల, ఎమ్మేల్యే ల ఆస్తులెంత, ఇప్పుడెంత అని వజ్రేష్ యాదవ్ టిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. రాష్ట్రాన్ని ధోచింది చాలక కాంగ్రెస్ వి 420 హామీలని విమర్శిస్తారా అని నిలదీశారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ముసుగులో చేసిన దోపిడీని చూడలేకనే ప్రజలు అధికారం నుంచి తరిమి కొట్టారన్నారు. ఇక మేడ్చల్ జిల్లాలో మాజీ మంత్రి మల్లారెడ్డి అచ్చోసిన ఆంభోతోలే గ్రామాలు, మున్సిపాలిటీల మీద పడి దోచుకుని తిన్న విషయాలు ఇప్పుడు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయన్నారు. మాజీ మంత్రి మల్లారెడ్డి భూ భాగోతాలను బయట పెడుతూ... బాధిత రైతులు, రోడ్ల మీదకు వస్తుండటమే ఇందుకు నిదర్శనమన్నారు. జిల్లాలో మల్లారెడ్డి చేసిన భూ ఆక్రమణలను బయట పెడతానని వజ్రేష్ యాదవ్ హెచ్చరించారు.

# గ్రామాలన్నీ ఇందిరమ్మ రాజ్యం కావాలి

- 6 గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ప్రజాపాలనలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 05): ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్ద ఉమ్మెంతల్ గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా పాలన ద్వారా పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అభయాసం 6 గ్యారంటీ పథకాలను అర్హులైన పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని హామీ ఇస్తున్నానని అన్నారు. ప్రతి ఇంటికి అభయాసంతో పాటు మహాలక్ష్మి 500 కే ఉచిత గ్యాస్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ఇల్లు నిర్మించుకోవడానికి ఆర్థిక సాయం రైతు భరోసా లాంటి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలను చేపట్టినట్లు వెల్లడించారు. వికారాబాద్ జిల్లాలోని పరిగి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. అర్హులైన పేదలను గుర్తించి సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం స్థానిక సర్పంచ్ శ్రీధర్ గుప్తా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా అందరికీ అందేలా చూడాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమాదేవి, ఉపసర్పంచ్ భరత్ లాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, డిసిసి ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, పెంటయ్య, సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకటేశ్వర్ గుప్తా, సుభాష్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్, కో-ఆప్షన్ సభ్యులు ఆయుబ్ ఖాన్, చౌదరి యాదవ రెడ్డి, అల్తాఫ్ రామచందర్, యేసు, ఏపీవో రాములు, ఏపిఎం బందయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

- ప్రజల వద్దకే ప్రజా పాలన..
- పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాంమ్మోహన్ రెడ్డి



ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 05): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని, ప్రజల వద్దకే ప్రజా పాలన ఉంటుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రాం మ్మోహన్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరిగి మండల పరిధిలోని సుల్తాన్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... 6 గ్యారంటి పథకాల అమలు కోసం అధికారులు గ్రామాలకు వచ్చి దరఖాస్తులు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రజలు పథకాల కోసం కార్యాలయాల చుట్టు తిరగకుండా ప్రజల వద్దకె పాలన తీసుకెళ్లడమె కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. ఆరు గ్యారంటిల్లో బాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు నెలకు రూ. 2500, రూ. 500 లకె గ్యాస్ సిలిండర్, పించన్లు రూ. 4 వేలకు పెంపు, అలాగె రేషన్ కార్డులు లేని వారు దరఖాస్తులు చేసుకొ వాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ 6వ తేది చివరి తేది కాదని ఆ తర్వాత కూడ అధికారులు దరఖాస్తులు తీసుకుంటారని పేర్కొన్నారు. తేది గడిచిపో యిందని ఎవరు ఆందోళన చెందవద్దని ప్రతి నాలుగు నెలలకు ఒక సారి ఈ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి

## వికారాబాద్ టు హైదరాబాద్ నూతన ఎక్స్ ప్రెస్ బస్సు ప్రారంభం

- వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05): తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సారథ్యంలో వికారాబాద్‌ను మరింత అభివృద్ధి చేసుకుందామని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. తెలంగాణ గౌరవ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు శుక్రవారం వికారాబాద్ ఆర్టీసీ బస్సు డిపోలో వికారాబాద్ నుంచి హైదరాబాద్ కు నడపనున్న నూతన ఎక్స్ ప్రెస్ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వికారాబాద్ ఆర్టీసీ డిపోలో 65 బస్సులు ఉండగా అందులో 64 బస్సులు ఆర్డినరీ బస్సులు కాగా.. కేవలం ఒకే ఎక్స్ ప్రెస్ బస్సు మాత్రమే ఉందని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లడంతో.. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చొరవతో ఈరోజు నూతన ఎక్స్ ప్రెస్ బస్సును ప్రారంభించారు. భవిష్యత్తులో మరిన్ని నూతన బస్సులను ప్రారంభించుకుందా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, డిపో మేనేజర్ భక్షి నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్, విశ్వనాథం సత్యానారాయణ, రత్నారెడ్డి, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన




ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి, 05): మండలంలోని కొర్రెముల గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు శుక్రవారం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. వెంకటాపూర్ గ్రామంలోని అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ సెల్ యూనిట్-3 సహకారంతో ఐఇఇఇ సిఐఎస్ చాప్టర్ ద్వారా కమ్యూనిటీ ఔట్రిచ్‌లో భాగంగా కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి అనంతరం ఏ కోర్సులో చేరాలి, ఎందులో చేరితే అవకాశాలు ఎలా ఉంటాయి, ఏ కోర్సు కష్టంగా ఉంటుంది, ఏ కోర్సు చదివితే జీవితంలో త్వరగా స్థిరపడవచ్చునే తదితర విషయాలపై విద్యార్థులకు ఈ సందర్భంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐ విభాగం విద్యార్థులు, సిఐఎస్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ ఎం.తృప్తి, లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎన్ఎస్ఎస్ యూనిట్-3 కార్యక్రమ ఆఫీసర్ ఎం.మధుకర్, జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.వరలక్ష్మి, ఇంచార్జి వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ఎస్టిసెల్ ప్రధాన కార్యదర్శి రవి నాయక్



ధరఖాస్తులను స్వీకరిస్తున్న దృశ్యం

చౌడాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 05): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రవి నాయక్ అన్నారు. శుక్రవారం చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి తండాలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్టిసెల్ ప్రధాన కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంబడే ఇచ్చిన మాట నిలబెట్టుకుంటుందని అధికారంలోకి రాగానే ఆరు గంటలు అమలు చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికే ఒకటి అమలు చేసిందని ఇంకా అమలు చేసేటివి 5 ఉన్నాయని వాటిని కూడా త్వరలో అమలు చేస్తుందని అన్నారు. ప్రజలందరూ ప్రజాపాలన కార్యక్రమంలో ఏ పథకాలు కావాలో తప్పులు లేకుండా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ భద్రునాయక్,గ్రామ కార్యదర్శి నవీన్, గ్రామ పెద్దలు అంజు నాయక్, అశ్విని, రాములు, హుమ్య, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాల మేరకు కంకరను తొలగించిన ఆర్ అండ్ బీ అధికారులు

- తమకు సమాచారం ఇవ్వకుండానే-కంకర వేసి ఇబ్బందులకు గురి చేశారన్న భూ యజమాని హబీబ్ సుల్తాన



తాండూరు మండలం చెంగోల్ గ్రామ శివారులో తమ పొలంలో వేసిన కంకరన చూపిస్తున్న భూ యజమాని భర్త నయీంఅఖ్తర్

తాండూరు రూరల్, ఎమేజర్ న్యూస్ (జనవరి 05): తాండూరు మండలం చెంగోల్ గ్రామ శివారులో కొనసాగుతున్న బైపాస్ రోడ్డు పనులను ఓ రైతున్యాయస్థానాన్ని ఆశ్రయించి కంకరను తొలగించేలా డీఈ శ్రీనివాస్ ను కోరారు. దీంతో ఆర్అండ్బీ అధికారులు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం రోడ్డుపై వేసిన కంకరను జేసీబీ సహాయంతో తొలగించారు. భూ యజమాని హబీబ్ సుల్తానా, ఆమె భర్తనయీంఅఖ్తర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. చెంగోల్ గ్రామ శివారులోని సర్వేనెంబర్-250, 248లో తమకు 24గుంటల పట్టాభూమి ఉందని తెలిపారు. ఇట్టి భూమిలో నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం ఆర్అండ్ బీ అధికారులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే భూమిలో నుంచి రోడ్డు వేశారు. దీంతో అప్పట్లో అట్టి భూమిలో ఉన్న పాలిషింగ్ యూనిట్లను తొలగించడంతో పెద్ద ఎత్తున నష్టపోయినట్లు తెలిపారు. అయితే ఇట్టి విషయంపై రోడ్డును తొలగించాలని అధికారులను కోరినప్పటికీ పట్టించుకోలేదు. తమ భూమి నష్టపోతున్నామని, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తమ భూమిలో నుంచి రోడ్డు వేశారని ఆగస్టు 2023లో న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు వారు తెలిపారు. తమకు న్యాయస్థానం అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో అట్టి రోడ్డును తాండూరు ఆర్అండ్ బీ డీఈ శ్రీనివాస్ జేసీబీ సహాయంతో శుక్రవారం తొలగించా రు. అయితే 2017లో తమ భూమిలో ఎలాంటి నోటిఫికేషన్ఇవ్వకుండానే రోడ్డు వేశారని, దీంతో తాము కోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. 2017లో రోడ్డు వేయడం వల్ల పాలిషింగ్ మాభూమిలో ఉన్న పాలిషింగ్ యూనిట్లకు భారీగా నష్టం జరిగిందని వాపోయారు. ఇప్పటికైనా ఆర్అండ్బి అధికారులు తమ పొలంపక్క నుంచి అలైమెంట్ మార్చి రోడ్డు వేస్తే బాగుంటుందని కోరారు. ఈ విషయంపై తాండూరు ఆర్అండ్ డీఈ క్షేత్రస్థాయిలో-పర్యటించి బైపాస్ రోడ్డు నిర్మాణం కోసం అప్పట్లో అబీబ్ సుల్తానాకు సంబంధించిన 24 గుంటల భూమిని రోడ్డు నిర్మాణం కోసం తీసుకున్నది వాస్తవమేనని, అయితే బ్యాంకు అకౌంట్లు ఇవ్వకపోవడం, భూమికి సంబంధించిన సమగ్ర వివరాలు ఇవ్వకపోవడంతోవారికి పరిహారం అందలేదన్నారు. కొంతమందికి భూ వివరాలు సరిగ్గా లేనందున పరిహారం డబ్బులు ఇవ్వాల్సి ఉందని, త్వరలోనే-వారందరికీ క్లియర్ చేస్తామని చెప్పారు.



కంకరను తొలగిస్తున్న దృశ్యం.

# డ్రైవర్ నిర్లక్ష్యంతో ఘోర రోడ్డు ప్రమాదం..

- ఆర్టీసీ బస్సు డీ ...వ్యక్తి మృతి
- యాచారం సిఐ సైదయ్య





యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 05): రంగారెడ్డి జిల్లా యాచారం మండలం మాల్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శుక్రవారం యాచారం సీఐ సైదయ్య వివరాల ప్రకారం ....మండల పరిధిలో నంది వనపర్తి గ్రామం. నాగళ్ళపల్లి రామ్ రెడ్డి ( 65) యాక్టివా స్కూటీ TS 07 FY 8209 యాచారం నుండి మాల్ వెళ్తుండగా మైసమ్మ గుడి రాఘవేంద్ర హోటల్ దగ్గర. దేవరకొండకు డిపోకు చెందిన బస్సు TS UA 8484 డ్రైవరు అతివేగంతో నిర్లక్ష్యంతో స్కూటీని ఢీకొట్టడంతో.. స్కూటీపై వెళ్తున్న వ్యక్తి కింద పడగా వ్యక్తి తలపై నుండి బస్సు వెళ్లడంతో వ్యక్తి అక్కడికక్కడే మృాఎతి చెందాడు. యాచారం పోలీసులు వెంటనే సంఘటన స్థలాన్ని కి చేరుకుని మృాఎతి చెందిన వ్యక్తిని గుర్తించారు. ఆర్టీసీ బస్సును . బస్సు డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్ రమణ ఉన్నారు.

# చిన్నారులపై వీధి కుక్కల దాడి



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 5): వీధి కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలైన సంఘటన కొడంగల్ మండల పరిధిలోని టేకుల్కోడ్ గ్రామంలో జరిగింది. గ్రామంలో 50 నుంచి 60 వీధి కుక్కలు తరచూ మనుషులు, మేకలు, కోళ్లపై దాడులు చేస్తున్నాయని స్థానికులు వాపోయారు. శుక్రవారం గ్రామంలో అభిరామ్, చిన్నారి అనే పిల్లలపై వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించినట్లు తెలిపారు. చిన్నారులు వీధుల్లోకి వెళితే వీధి కుక్కలు దాడి చేస్తూ గాయపర్చడం పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా చెలరేగిపోతున్న వీధి కుక్కలను తొలగించేందుకు గ్రామ సర్పంచ్ చర్యలు తీసుకోవాలని కోరారు.

# తండోపతండాలుగా గ్యాస్ కంపెనీలకు ప్రజలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 05); కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు గ్యాస్ సిలిండర్లపై రాయితీలు ఇస్తాము అనడంతో ప్రజలు తండోపతండాలుగా గ్యాస్ కంపెనీలకు క్యూ కడుతున్నారు. అందులో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో ఉన్న గ్యాస్ కంపెనీల వద్ద బారులు తీరుతున్నారు. గ్యాస్ కంపెనీ అధికారులు గ్యాస్ కంపెనీ ఆఫీసులకు సమయాన్ని ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కే వై సీ వేలు ముద్ర వేయించుకుంటామన్నారు. ఇలా తండోపతండాలుగా రావొద్దు అని ఇంట్లో నుంచే మీ సెల్ ఫోన్ల నుండి కే వై సీ చేసుకోవచ్చు అని కూడా చెప్పినా ప్రజలు విపరీతంగా బారులు తీరడం మా ప్రతినిధి గమనించారు. ప్రభుత్వం కేవైసీ ఆధార్ కార్డ్ల అనుసంధానం చేసేందుకు గ్యాస్ కంపెనీలకు సమయాన్ని పాటించాలని చెప్పిన ప్రజలు రావడం ఆందోళనకరం



గా ఉందని గ్యాస్ కంపెనీల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎలా ఉండగా అటు బడంగ్ పేట్ ఇటు మీర్ పేట్ బాలాపూర్ ప్రాంతాలలో ప్రజలు తండోపతండాలుగా గ్యాస్ కంపెనీల ముందు బార్లు తీరుతున్నారు. ఉదయం మంచు పడుతున్న కూడా ప్రజలు బారులు తీరారు. హరి నారాయణ ఇండియన్ గ్యాస్ కంపెనీ యజమాని రమేష్ దాదాపు రోజుకు వంద నుండి 200 మంది మహిళలకు కే వై సీ చేస్తున్నామని తెలిపారు. మా సిబ్బంది కూడా ఎలాంటి చిరాకులు పడకుండా వచ్చిన మహిళలను ప్రతి ఒక్కరికి సహకరిస్తున్నారన్నారు. మహిళలు అందరూ మా సమయస్ఫూర్తిని గౌరవించి సహకరించాలని రమేష్ కోరారు.

# పట్టుబడ్డ అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లు



వికారాబాద్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 05): ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లను టాస్క్ఫోర్స్ ఇంచార్జ్ ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ స్వాదీనం చేసుకున్నారు. వికారాబాద్ పట్టణంలోని కన్యలాల్బాగ్ కాలనీలో కొత్తపల్లి చంద్రారెడ్డి అనే వ్యక్తి తన ఇంట్లో సబ్సిడీ డోమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ ఉంచుకొని అధిక ధరకు విక్రయిస్తున్నాడు అనే సమాచారంతో వికారాబాద్ జిల్లా టాస్కోర్స్ఇంచార్జి ఎస్ఐ ప్రశాంత్ వర్ధన్ మరియు బృందం అలాగే వికారాబాద్ స్థానిక పోలీసులు కలిసి సంయుక్తంగా దాడి చేసి 38 డొమెస్టిక్ సిలిండర్లను స్వాధీన పరచుకుని వికారాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ఆలయ ఆవరణలో ఉన్న ఇల్లు ఆక్రమణ

## ఖాళీ చేయించిన దేవదాయ శాఖ,గ్రామస్తులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి05)ఓ వ్యక్తి భక్తి పేరుతో ఆలయ ఆవరణలో ఉన్న ఇంటినే ఆక్రమించాడు.దేవాదాయశాఖ అధికారులు గ్రామస్తుల సహకారంతో శుక్రవారం ఖాళీ చేయించారు. నగర శివారు ప్రాంతంలో అతి ప్రాచీనమైన మామిడిపల్లి శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఉంది. ఆ ప్రాంతంలో ఉన్న ఇంటిని ఓ వ్యక్తి భక్తి ముసుగులో కబ్జా చేసి అందులో నివాసం ఏర్పరచుకున్నాడు. ఈ విషయమై అతన్ని గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు పలుమార్లు హెచ్చరించిన ఖాళీ చేయలేదు.అక్కడ ఉన్న ఇల్లు ఆలయంలో పూజ చేస్తున్న వేద పండితుల కోసం నిర్మించామని తక్షణమే ఇక్కడ నుండి ఖాళీ చేసి వెళ్లిపోవాలని ఆ వ్యక్తికి సూచించిన ఎలాంటి స్పందన లేదు.దీంతో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మురళి కృష్ణ ఆలయ ఆవరణలో ఉన్న ఇంటిని అక్రమంగా ఆక్రమించిన వ్యక్తిని శుక్రవారం ఖాళీ చేయించి, ఆ గదిలో ఉన్న సామాగ్రిని బయటికి పెట్టి రూమ్ కి తాళం వేసి సీల్ వేశారు. భక్తులు పెద్ద ఎత్తున పోగవ్వడంతో పహాడీ షరీఫ్ పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల వెంకటేష్, అశోక్ ముదిరాజ్,కృష్ణ నాయి, ఈసంపల్లి పద్మ శంకర్ గౌడ్, సహదేవ్, శ్రీ పంచముఖి హనుమాన్ వ్యాయామశాల కమిటీ సభ్యులు పూల సురేష్, శ్రీకాంత్, విగ్నేష్,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.





హైదరాబాద్లోని బంజారాహిల్స్ నందు గల భారతి సిమెంట్ ప్రధాన కార్యాలయంలో మానేజింగ్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి,అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ కొండల్ రెడ్డిని పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, టి. శంకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 05):

# ఇకా అధికార పార్టీ నేతల గురి తాండూరు మార్కెట్ కమిటీ పాలక వర్గం వైపు

- చైర్ పర్సన్, మరియు డైరెక్టర్స్ పోస్టుల కోసం పోట పోటీ
- నేడే మార్కెట్ కమిటీ సమావేశం

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 05): తెలంగాణ రాష్ట్రంలోని అతి పెద్ద వ్యవసాయ మార్కెట్లలో ఒక్కటైన తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి తో పాటు డైరెక్టర్స్ పోస్ట్ ల కోసం పోటీ తీవ్రంగా పెరుగుతుంది. గత ప్రభుత్వ హయాంలో మార్కెట్ కమిటి పాలక వర్గం ఏర్పడడం ఇటీవలనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవుల రద్దుకు కొత్త ప్రభుత్వం శ్రీకారం చుట్టింది కొన్ని రోజుల క్రితం రాష్ట స్థాయి లోని నామినేటెడ్ పదవులను రద్దు చేశారు తాజాగా రాష్ట్రంలోని అన్నీ జిల్లాలకు చెందిన జిల్లా లైబ్రరీ చైర్మన్ పోస్ట్ లను రద్దు చేశారు. జిల్లా లైబ్రరీ చైర్మన్ గా తాండూరు కు చెందిన రాజు గౌడ్ ఇన్నాళ్లు కొనసాగి ఇప్పుడు ఔట్ అయ్యారు. తాండూరు మార్కెట్ కమిటి పాలక వర్గం కూడ కొన్ని నెలల క్రితం తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హయాంలో నియామకం అయ్యారు. తాండూరులో ఉన్నా ఎండోమెంట్ శాఖకు చెందిన దేవాలయాల పాలక మండలి లు కూడ రద్దు అయ్యాయి. ఇప్పుడు తాండూరు మార్కెట్ కమిటి నెంబర్ వచ్చిందని చెప్పవచ్చు. అయితే ఇక్కడ ఒక్క కిటుకు ఉంది అని పలువురు అంటున్నారు. మార్కెట్ కమిటి నిర్ణయంలో కుల ప్రతి ప్రాదికన రిజర్వేషన్ సిస్టంలో నియామకాలు జరిగాయి. కాబట్టి వాటిని వెంటనే రద్దు చేయడం కుదరదని అంటున్నారు. ఏది ఏమైనప్పటికి ఇక అధికార పార్టీ పెద్దల గురి మార్కెట్ కమిటి పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ బీసీ మహిళకు రిజర్వేషన్ ఉన్నది చాలా మంది పోటీ పడుతున్నప్పటికీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నీ కోణాల్లో ఆలోచించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తుందిద ఈ రోజు శనివారం నాడు మార్కెట్ కమిటి పాలక వర్గం సమావేశం కూడ జరుగనుంది. ఈ సమావేశం చివరి సమావేశం కానుంద... లేక మరిన్ని సమావేశాలకు ఆస్కారం ఉంటుందా.. అనే ప్రశ్న అందరిలో మెదులుతుంది. కొన్ని రోజులు కూడ పదవుల్లో ఉండే అవకాశం లేకపోవడంతో వారిని వేదిస్తున్న బాధ.



తాండూరు మార్కెట్ కమిటి కార్యాలయం దృశ్యం.

# నేటి నుండి ఇస్తెమా కార్యక్రమం

★ ఏర్పాట్లను పరిశీలించిన పరిగి ఎమ్మెల్యే రాం మ్మోహన్ రెడ్డి



ఇస్తేమా ఏర్పాట్లను పరిశీలిస్తున్న పరిగి ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 05): నేటి నుండి మూడు రోజుల పాటు పరిగి మండల పరిధిలోని న్యామత్ నగర్ శివారులో ఇస్తేమా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఇరు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల నుండి కూడా ముస్లింలు హాజరు కానున్నారు. ఇస్తేమా కార్యక్రమం నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రు. 2.40 కోట్లు మంజూరు చేసింది. నేటి నుండి ప్రారంభం అయ్యే ఇస్తెమ కార్యక్రమం ఏర్పాట్లను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాంమోహన్ రెడ్డి పరిశీలించారు. తాగు నీటి సదుపాయం, విద్యుత్ తదితర అంశాల ఏర్పాట్లను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడారు... ఎలాంటి ఇబ్బందులూ కలుగ కుండా చూడాలని అధికారులకు సూచించారు.



ఏర్పాట్ల పై చర్చిస్తున్న ఎమ్మెల్యే రాం మోహన్ రెడ్డి.

## మెరుగైన ఉపాధి అవకాశాలకు ఉచిత శిక్షణ

### తరగతులు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయి

### టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీ కార్పోరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్‌దాస్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి, 05): శిక్షణ తరగతులతో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందడానికి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని టెక్స్ అకాడమీ గ్రూప్ ఆఫ్ కంపెనీ కార్పోరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ అన్నారు. మండలంలోని ఘణపూర్ గ్రామంలో గల కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం టెక్స్ అకాడమీ సహకారంతో విద్యార్థులకు కంప్యూటర్ కోర్సులో ఉచిత ఆన్‌లైన్ పరీక్ష నిర్వహించి, ఉత్తీర్ణత పొందిన వారికి ఉపాధి అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా మోహన్‌దాస్ మాట్లాడుతూ ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ కెరీర్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇలాంటి అవకా శాలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కంప్యూటర్ సైన్స్ విభాగాల నుండి ఉద్యోగాలకు ఎంపికైన కోటా ప్రభాస్‌రెడ్డి, షేక్ అహ్మద్, శిరీష, నీకాది, సత్యనారాయణ, కుండోజు విజయ్, అఖిల్, థామస్‌లను అభినందించారు. విద్యార్థులకు ఇలాంటి అవకాశం కల్పించిన టెక్స్ అకాడమీ యాజమాన్యంకు ప్రిన్సిపాల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జె.శ్రీకాంత్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



ప్రజాపాలనలో లబ్ధిదారుల దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారులు, నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 5): ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'అభయ హస్తం' ఆరు గ్యారంటీ పథకాలకు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్ అన్నారు. శుక్రవారం కొడంగల్ మండల పరిధిలోని రుద్రారం, పాటిమీదిపల్లి గ్రామాల్లో అధికారులు ప్రజాపాలన సదస్సులు నిర్వహించారు. ప్రజాపాలనలో భాగంగా తహసీల్దార్ బి.విజయ్‌కుమార్ సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని గ్రామ ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం ఆరు గ్యారంటీ పథకాలకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పాటిమీదిపల్లి గ్రామంలో మండల ప్రత్యేకాధికారి స్టీవెన్ నీల్ ప్రజాపాలనలో దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వెంకటలక్ష్మీ, బాలమణి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆర్.ఆనంద్‌రెడ్డి, నాయకులు వెంకటయ్యగౌడ్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి



ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ చైర్మన్ తదితరులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 5): ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని 9, 10వ వార్డుల్లో అధికారులు నిర్వహించిన ప్రజాపాలన సదస్సుల్లో ఆయన పాల్గొన్నారు. అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్‌లు శంకర్‌నాయక్, సరోజ, మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్, మురారివశిష్ట, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు ఆసిఫ్‌ఖాన్, ఎండీ.ముస్తాఫ హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

## కాడ్లాపూర్ నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం



కాడ్లాపూర్ గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభిస్తున్న దృశ్యం.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 05): పరిగి మండల పరిధిలోని కాడ్లాపూర్ గ్రామం లో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవానాన్ని శుక్రవారం స్థానిక నాయకులతో కలిసి పరిగి ఎమ్మెల్యే డాక్టర్.టి.రాంమ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి హరిప్రియ ప్రవీణ్ రెడ్డి, ఎంపీపీ అరవింద్ రావు, ఎంపిటిసి బొంపల్లి ఉమాదేవి, సర్పంచ్ జంగయ్య, ఉపసర్పంచ్ సత్తయ్య, నాయకులు పులెందర్, పుడురు జంగయ్య, గాండ్ల రమేష్ గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు..

## బోడుప్పల్లో ప్రభుత్వ స్థలాలను కాపాడండి

★ సిపిఐ మండల కార్యదర్శిరచ్చ కిషన్



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 05): మేడిపల్లి మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వే. నెం-63/28 నుంచి 63/39లో గల ప్రభుత్వ భూముల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మేడిపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో ఆర్ఐ సునీతకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రచ్చ కిషన్ మాట్లాడుతూ... బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గతంలో కలెక్టర్ ఆధ్వర్యంలో 22 ఎకరాలకు ప్రభుత్వ స్థలమును సమీకృత భవనాలకు కేటాయించి అట్టి ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ చేశారన్నారు. ఇప్పుడు భూ కబ్జాదారులు అట్టి ఫెన్సింగ్‌ను తొలగించి యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. వీరిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఇట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, బికేఎంయు మండల అధ్యక్షులు భూతం, ఐలయ్య, సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, సోమరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ప్రభుత్వ భూమి కబ్జా అయిన దృశ్యం.

సూర్య



# మాడ్గుల మండల ప్రజల ఆశలన్ని ఆయనమీదనే ..!

- గత పాలకుల ఉదాసీనతతో మండలంలో అసంపూర్తిగా సాగునీటి కాలువల నిర్మాణం
- యేండ్లు గడుస్తున్నా అతీగతిలేని అందుగుల,అన్నెబోయిన్‌పల్లి, సుద్ధపల్లి వాగులపై వంతెనల నిర్మాణం
- స్థలపరిశీలన, శంఖుస్థాపనలకే పరిమితమైన కలకొండ, బ్రాహ్మణపల్లి విద్యుత్ ఉప కేంద్రాల నిర్మాణాలు
- ప్రత్యేక తెలంగాణలో సైతం బిటిరోడ్లకు నోచుకోని మారుమూల గ్రామాలు, తాండాలు
- సమస్యల పరిష్కారంపై ఏరి కోరి గెలిపించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డిపైనే మండలవాసుల ఆశలన్ని







మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 05): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్ధ కాలం గడుస్తున్నా నేటికి మాడ్గుల మండలంలో అనేక సమస్యలు తిష్టవేసి పాలకుల పనితీరును వెక్కిరిస్తున్నవి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొదలు ప్రస్తుత రంగారెడ్డి జిల్లాలోనే అత్యంత వెనుకబడ్డ ఈ మండల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపాల్సి ఉండగా గత పాలకుల ఉదాసీనత మూలంగా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా ప్రజల ప్రధాన సమస్యలు అపరిష్కృతంగా మిగిలి స్థానికులను వేదనకు గురిచేస్తున్నవి. ప్రధానంగా మండల భూములను సస్యశ్యామలం గావించేందుకు చేపట్టిన మహత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం డి-82 ఉపకాలువ నిర్మాణ పనులు యేండ్ల కాలంగా అసంపూర్తిగా మిగిలిపోయి కంపచెట్లతో దర్శనమిస్తున్నది. కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల పొరుగు మండలాలైన వెల్దండ, ఆమనగల్లు నుండి మండల పరిధిలోని అవురుపల్లి, దొడ్లపహాడ్, నాగిల్ల మీదుగా గ్రావిటిని దృష్టిలో ఉంచుకొని అప్పారెడ్డిపల్లి, నర్సాయపల్లి, పెద్దమాడ్గుల, కొత్తబ్రాహ్మణపల్లి గ్రామాల శివారు వరకు చిన్ననీటి పారుదల శాఖ ఆధ్వర్యంలో రైతుల భూముల్లో కాలువలు తవ్వి వదిలేశారు. దీంతో వర్షాకాలంలో వరదనీరు ఈ కాలువల గుండా రైతుల పంటపొలాల్లో పారి కష్టపడి సాగుచేసిన పంటలు వరదనీటికి కొట్టుకుపోయిన సందర్భాలు అనేకం ఉన్నాయి. అంతేగాకుండా ఈ పథకం ద్వారా మండల రైతులకు సాగునీరు అందించేందుకు తవ్విన కాలువలు పలుచోట్ల అసంపూర్తిగా మిగిలి గత పాలకుల పనితీరును హేళనచేస్తున్నవి. ఇదిలా వుండగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ద్వారా మాడ్గుల మండలంలోని ఇర్విన్, బ్రాహ్మణపల్లి, అన్నెబోయిన్‌పల్లి తదితర గ్రామాల రైతుల భూముల్లో గత ప్రభుత్వం బలవంతపు భూసేకరణ చట్టం కింద భూములు సేకరించి కాలువలు తవ్వినా నేటికి అట్టి కాలువ పూర్తికి నోచుకోలేదు. పైగా అన్నెబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన 25మంది రైతుల భూములు కాలువ నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం హోల్డ్‌లో ఉంచినప్పటికి వారికి సంబంధిత పరిహారం చెల్లించలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు.

మండలంలో అతీగతిలేని వంతెనల నిర్మాణాలు

మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల మధ్య రహదారులపై ప్రవహించే వాగుల మూలంగా వర్షాకాలంలో ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నది. ప్రధానంగా మండల పరిధిలోని అందుగుల వాగుపై వంతెన నిర్మాణం చేపడితే రంగారెడ్డి జిల్లా సరిహద్దు గ్రామమైన అందుగులతో పాటు సమీప జిల్లాలైన నాగర్‌కర్నూల్, నల్లగొండ జిల్లాల్లోని వివిధ గ్రామాలకు రాకపోకలకు సాగించేందుకు వీలుంటుంది. ఈ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని పలుమార్లు స్థానిక నాయకులు, ప్రజలతో కలిసి ఉన్నతస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నపించినప్పటికి ఎవరు పట్టించుకున్న దాఖలాలు లేవని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అందుగుల వాగుపై వంతెన నిర్మాణ విషయంపై గతంలో అప్పటి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రఘునందన్‌రావు, అప్పటి అడిషనల్ కలెక్టర్ ప్రితిక్‌జైన్ తదితరులు సందర్శించినప్పటికి ఎలాంటి ప్రయోజనం లేకుండ పోయినట్లు స్థానికులు వాపోతున్నారు. కాగా 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం అందుగుల వాగుపై వంతెనల నిర్మాణానికి నిధులు కేటాయించినట్లు అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ చేతులమీదుగా శంఖుస్థాపన సైతం పూర్తిచేయగా నేటికి వంతెన నిర్మాణం కార్యరూపానికి నోచుకోలేదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. అదే విధంగా మండల పరిధిలోని అన్నెబోయిన్‌పల్లి- కొత్త బ్రాహ్మణపల్లి గ్రామాల రహదారిలో వాగుపై వంతెన లేక వర్షాకాలంలో అన్నెబోయిన్‌పల్లి గ్రామం నుండి మండల కేంద్రానికి రాకపోకలు సాగించేందుకు సుమారు 16 కిలోమీటర్ల దూరభారంతో ఆ గ్రామ ప్రజలు ప్రయాణించాల్సి వస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ రహదారిపై వంతెన నిర్మించేలా చర్యలు చేపట్టాలని ఇప్పటికే పలుమార్లు గ్రామసర్పంచ్ పోలె కళయాదయ్య, స్థానికులు గత ఎమ్మెల్యేతో పాటు అధికారుల దృష్టికి తీసుకెళ్ళినప్పటికి ఎన్నికలకు ముందు శంఖుస్థాపన మినహా ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా నల్లగొండ జిల్లా వింజమూరు సాగర్ హైవే నుండి మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలు, తాండాలకు రాకపోకలు సాగించే సుద్ధపల్లి ప్రధాన రహదారిలో వాగుపై వంతెన లేక యేండ్ల కాలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వరదనీటి బారినపడి ఇప్పటికే పలువురు తృటిలో ప్రాణాపాయం నుండి బయటపడిన విషయం విధితమే. కాగా ఈ వాగుపై సైతం గత ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు పేర్కొన్నప్పటికి వంతెన నిర్మాణ ఆనవాళ్ళే ఆ దరిదాపుల్లో లేవని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. నర్సంపల్లి - గిరికొత్తపల్లి గ్రామాల మధ్య మూడుచోట్ల వాగుపై వంతెనల నిర్మాణం లేకపోగా శంఖుస్థాపనలతో సరిపెట్టడంతో ఈ రహదారిలో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని రాకపోకలు సాగించాల్సిన దుస్థితి దాపురించినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్థలపరిశీలన, శంఖుస్థాపనలకే పరిమితమైన విద్యుత్ ఉపకేంద్రాలు

మాడ్గుల మండలంలోని కలకొండ, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో నిర్మించతలపెట్టిన 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణానికి యేండ్లు గడుస్తున్నా మోక్షం లేదని, గత ప్రభుత్వ హాయంలో ఉమ్మడి కలకొండ గ్రామపంచాయతి పరిధిలోని ప్రస్తుత చంద్రాయన్‌పల్లి గ్రామపంచాయతి శివారులో విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపికచేసి అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ శంఖుస్థాపన సైతం పూర్తిచేశారు. అదే విధంగా ఉమ్మడి బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతి పరిధిలో ప్రస్తుత కొత్త బ్రాహ్మణపల్లి గ్రామ సమీపంలో రైతువేదిక వద్ద 33/11కెవి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణానికి స్థలాన్ని ఎంపికచేసి శంఖుస్థాపన చేసి యేడాది కావస్తున్నా నేటికి ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉన్నట్లు స్థానికులు వాపోతున్నారు.

పదేండ్ల ప్రత్యేక తెలంగాణలో బిటిరోడ్లకు నోచుకోని గ్రామాలు, తాండలు

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్ధ కాలం గడుస్తున్నా మాడ్గుల మండలంలోని పలు గ్రామాలు , తాండాలకు నేటికి సరైన రహదారి వసతిలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మండలంలోని అవురుపల్లి నుండి నల్లవారిపల్లికి, నల్లవారిపల్లి నుండి చారకొండ ప్రధాన రహదారి వరకు, అదే విధంగా నల్లవారిపల్లి నుండి మాడ్గుల ప్రధాన రహదారి వరకు మట్టిరోడ్లపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాకుండ మండలంలోని చారకొండ ప్రధాన రహదారి నుండి గోప్యతాండ, శెనిగెలగుట్టతాండ, సంద్రాల్లగడ్డతాండ, తోడేలుగుండుతాండ, మద్రిబండతాండ రెడ్డిపురంతో పాటు ఆమనగల్లు- మాడ్గుల రహదారి నుండి పకీరతాండ వరకు బిటిరోడ్డు లేక వర్షాకాలంలో బురదమయంగా మారే మట్టిరోడ్లపై ప్రజలు అనేక అవస్థల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. అంతేగాకుండ ఇర్విన్ నుండి రెడ్డిపురం మీదుగా గాంగ్యనగర్ తాండ, రెడ్డిపురం మీదుగా జాల్వంపుతాండ, చౌటకుంటతాండ, చెట్లగుట్టతాండ, నర్సంపల్లి చౌరాస్తా వరకు, అక్కడి నుండి జర్పులతాండ, మక్తతాండ, జంగుతాండ వరకు అదే విధంగా దుబ్బతాండ మీదుగా మన్యతాండ, కూభ్యతాండ రహదారి వరకు బిటిరోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఆర్కపల్లి ముత్యాలమ్మ ఆలయం నుండి పడమటితాండ మీదుగా ఇర్విన్ వరకు బిటిరోడ్డు లేక ప్రజలు ఇబ్బందుల మధ్య రాకపోకలు సాగిస్తున్నారు. ఆయా గ్రామాలు, తాండాల మధ్య బిటి రోడ్ల నిర్మాణాలకు గత ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించినట్లు పేర్కొంటు అప్పటి ఎమ్మెల్యే పలుచోట్ల శంఖుస్థాపనలు చేసినప్పటికి ఎక్కడ కూడ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని స్థానికులు వాపోతున్నారు.

సమస్యల పరిష్కారంపై మండల ప్రజల ఆశలన్ని ఎమ్మెల్యే కసిరెడ్డిపైనే

మాడ్గుల మండలంలో తిష్టవేసిన ప్రధాన సమస్యల పరిష్కారంపై ప్రస్తుత కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపైనే మండల ప్రజలు కొండంత ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హాయంలో శాసనమండలి సభ్యులుగా ఉన్న కసిరెడ్డి మాడ్గుల మండలంలోని అనేక గ్రామాలు , తాండాలలో సిసి రోడ్లు, పలు అభివృద్ధి పనులకు తోడ్పాటునందించడం జరిగిందని, కసిరెడ్డి నారాయణరెడ్డికి కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల కంటే అధిక మెజార్టీనిచ్చి ఆయన విజయంలో మాడ్గుల మండల ఓటర్లే కీలకభూమిక పోశించిన నేపథ్యంలో మాడ్గుల మండల అభివృద్ధికి ఆయన ప్రత్యేక చొరవచూపుతారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

**మండలంలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం**



భట్టు కిషన్‌రెడ్డి - మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మాడ్గుల

మాడ్గుల మండలంలో నెలకొన్న ప్రజాసమస్యలన్నింటిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం. గత పాలకుల ఉదాసీనత మూలంగా అనేక గ్రామాల వాగులపై వంతెనల నిర్మాణం మొదలు వివిధ గ్రామాలు, తాండాల మట్టి రహదారులకు బిటి లేక ప్రధానంగా వర్షాకాలంలో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు.ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారి చేయించడంతో పాటు ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరుచేయించి మండల సమస్యలన్నింటిని పరిష్కరించేలా కాంగ్రెస్ పార్టీ తరపున శాయశక్తులా కృషిచేస్తాం.

**ప్రభుత్వం నుండి నిధుల మంజూరులో జాప్యంతోనే కెఎల్ఐ పనులు ఆలస్యం**

**చంద్రకాంత్ - మైనర్ ఇరిగేషన్ శాఖ ఏ.ఇ.ఇ, మాడ్గుల**



మాడ్గుల మండలంలో కెఎల్ఐ పథకం ద్వారా చేపట్టిన కాలువల నిర్మాణంలో ప్రభుత్వం నుండి భూసేకరణకు, పనుల పూర్తికి సంబంధించిన నిధుల మంజూరులో జాప్యం వల్లనే ఆలస్యం జరుగుతున్నది. ఇప్పటికే కాలువ నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల మంజూరుకు ప్రభుత్వానికి నివేదించాము

# చేవెళ్ల పార్లమెంట్...హస్తవాసి ఎవ్వరో.?

## బరిలో కేఎల్లార్, ఎలుగింటి మధుసూధన్‌రెడ్డి ▶▶ ఛాన్స్ దక్కేదెవరికో..?

రంగారెడ్డి జిల్లా, ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 27) : పార్లమెంట్ ఎన్నికలకు మరికొంత సమయం ఉన్నప్పటికీ... తమ తమ పార్టీల నుంచి గెలుపు గుర్రాల వేట మొదలు పెట్టాయి అన్ని ప్రధాన పార్టీలు. ఇందులో ఓ అడుగు ముందుకేసీ ఎమ్మెల్యే ఎన్నికల తరహాలో తమ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసే అభ్యర్థిని ప్రకటించేసింది బీఆర్ఎస్. దీంతో చేవెళ్లలో అప్పుడే ఎన్నికల వేడి రాజుకున్నట్లైంది. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన సిట్టింగ్ ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డికి మరో అవకాశం కల్పిస్తూ... బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం తీసేసుకోగా... ఇటీవలే రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వ్యూహాత్మకంగా అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి ఎవ్వరనేదానిపై చర్చ జోరందుకుంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి పోటీచేసి పరాజయం పాలైన కేఎల్లార్ చేవెళ్ల పార్లమెంట్ టికెట్ దక్కించుకునేందుకు గట్టిగానే ప్రయత్నాలు మొదలుపెట్టినట్లు చర్చ జరుగుతోంది. కానీ ఓ అవకాశం తీసుకున్న వ్యక్తికి మరో ఛాన్స్ ఇచ్చే విషయంలో కాంగ్రెస్ సుముఖంగా లేదనే చర్చ జరుగుతున్న క్రమంలో ఆ అవకాశాన్ని దక్కించుకునేందుకు టీపీసీసీ అధికార ప్రతినిధి ఎలుగింటి మధుసూధన్‌రెడ్డి కూడా గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియవచ్చింది. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు అలుపెరుగ ని పోరాటం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి అన్ని సందర్భాల్లో చేదోడు వాదోడుగా ఊంటూ... పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న మధుసూధన్‌రెడ్డి రేవంత్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా పేరుంది.

మధుసూధన్‌రెడ్డి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ లు పోటీపడుతున్నాయి. చేవెళ్ల కేంద్రంగా రాజకీయ వ్యూహాలు రచిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీకి మహేశ్వరం నియోజకవర్గం నుంచి ఇటీవల అసెంబ్లీకి పోటీ చేసి ఓటమి పా?ర్థ న కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సహా ఈ అసెంబ్లీ టికెట్ ఆశించి, చివరి నిమిషంలో భంగపడిన చిగిరి ంతపారిజాత నర్సింహ్మారెడ్డిలు పోటీ పడుతున్నారు. అదే విధంగా బీజేపీ నుంచి మాజీ ఎంపీ కొండా విశ్వేర్వర్‌రెడ్డి ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. ఇప్పటికే ఆయన ఆ పార్లమెంట్ స్థానం పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లోనూ పట్టు సాధించేందుకు యత్నిస్తున్నారు తనకంటూ ఓ ప్రత్యేక కేడర్‌ను తయారు చేసుకుని ముందుకు వెళ్తున్నారు. అయితే బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ ఈ ఎన్నికల్లో గెలుపు అంత ఆశామాషీ ఏమీ కాదు.

### ఆయనకు అన్నీ ప్రతికూల అంశాలే:

అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన ఇంఛార్జీగా వ్యవహరించిన వికారాబాద్‌లో బీఆర్ఎస్ ఓటమి పాలైంది. చేవెళ్ల అభ్యర్థికి అండదండగా నిలిచినప్పటికీ... చావుతప్పి లొట్టపోయినట్లు కేవలం 268 ఓట్ల తోనే గెలిచింది. రాజేంద్రనగర్ నుంచి ఆయన ఎమ్మెల్యే టికెట్ ఆశించినట్లు అప్పట్లోనే పెద్దెతున ప్రచారం జరిగింది. సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను పక్కన పెట్టి, ఆయన సొంతంగా కార్యక్రమాలు చేశారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తన తనయుడికి చేవెళ్ల నుంచి ఎంపీ టికెట్ ఆశించి భంగపడింది. ప్రస్తుత పరిస్థితుల్లో వీరిద్దరూ ఆయనకు సహకరించే పరిస్థితి లేదు. దీనికి తోడు శేర్‌లింగంపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్‌లో బీజేపీ బలంగా ఉంది. వికారా బాద్, పరిగి, తాండూరులో కాంగ్రెస్ హవా కొనసాగుతోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీజాపూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు ఇప్పటికీ పూర్తికాలేదు. గత ప్రభుత్వం జీఓ నంబర్ 111 ఎత్తి వేసినట్లు చెపుతున్నా..సాంకేతికంగా ఇప్ప టికీ ఈజీఓ అమల్లోనే ఉంది. అంతేకాదు మెమిన్‌పేట కేంద్రంగా ఆయనపై పలు భూ కబ్జా ఆ రోపణలు లేకపోలేదు. ఎంపీగా నియోజకవర్గంపై తనకంటూ ఓ సొంత ముద్రే కాదు సొంత కేడర్ కూడా లేదు. కేవలం ఆర్థికబలంతో పాటు అధిష్టానంతో ఉన్న సత్సంబంధాలు మినహా ..ప్రజలతో పెద్దగా అనుబంధం కూడా ఏమీ లేదు. సొంతంగా ప్రచారం చేసుకోలేని పరిస్థితి. ప్రతి చిన్న దానికి సిట్టింగ్, మాజీ ఎమ్మెల్యేలపైనే ఆధారపడక తప్పని పరిస్థితి. ఏరకంగా చూసి నా సిట్టింగ్ ఎంపీకి ఇక్కడ సానుకూల వాతావరణం కన్నా.ప్రతికూల వాతావరణమే ఎక్కువ కన్పిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో అధిష్టానం ఆయనకు మళ్లీ ఎంపీ టికెట్ కేటాయించడం కేడ ర్‌ను ఆందోళనకు గురి చేస్తుంది.

ఆ ఆంతర్యం ఏమిటో?నియోజకవర్గాల పునర్వ్యభజనలో భాగంగా చేవెళ్ల లోక్‌సభా నియోజకవర్గం 2009లో ఏర్ప డింది. తాండూరు, వికారాబాద్, పరిగి, చేవెళ్ల, రాజేంద్రనగర్, శేర్‌లింగంపల్లి, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గాలు దీని పరిధిలో ఉన్నాయి. తొలి ఎన్నికల్లో దివంగత మాజీ మంత్రి సూదినిజైపాల్‌రెడ్డి ఇక్కడి నుంచి విజయం సాధించారు. రెండోసారి పోటీకి ఆసక్తి చూపలేదు. 2014లో ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఇక్కడి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఆ తరా ?వత పోటీ చేసినా ఓటమి పాలు కాకతప్ప లేదు. 2018 సార్వత్రిక ఎన్నికల్లో గడ్డం రంజిగ్‌రెడ్డి గెల ?పొందారు. నిజానికి ఇక్కడి నుంచి ఒక సారి విజయం సాధించిన వారు..రెండోసారి పోటీకి ఆ్ఛక్తి చూపరు. ఇప్పటికే ఇలా ఆసక్తి చూపి పోటీ చేసిన వారు కూడా ఓటమి పాలయ్యారు. అనేక ప్రతికూలతల మధ్య రెండో సారి టికెట్ దక్కించుకున్న సిట్టింగ్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో గెలుపు అంత ఆశామాషీ విషయం ఏమీ కాదు. ఆయన తన గెలుపు కోసం భారీగానే శ్రమించాల్సి వస్తుంది. అంతేకాదు రాష్ట్ర వ్యాప్తంగా 17 లోక్‌సభ స్థానాలు ఉండగా, కేవలం చేవె ళ్లకు మాత్రమే అభ్యర్థి పేరును డిక్లేర్ చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అంతు చిక్కడం లేదు.

**2023 అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ పార్టీలకు వచ్చిన ఓట్లు ఇలా**

| నియోజకవర్గం | బీఆర్ఎస్, | కాంగ్రెస్ | బీజేపీ | పోలైన ఓట్లు |
|---|---|---|---|---|
| శేర్‌లింగంపల్లి | 1,57,557 | 1,10,934 | 80,293 | 3,26,361 |
| రాజేంద్రనగర్ | 1,21,734 | 62,057 | 59636 | 3,26,361 |
| మహేశ్వరం | 1,25,578 | 70,657 | 99,391 | 3,04,303 |
| చేవెళ్ల | 75,843 | 74,981 | 37,886 | 1,94,834 |
| పరిగి | 74,523 | 98,536 | 16,653 | 2,01,380 |
| వికారాబాద్ | 73,992 | 86,885 | 7,132 | 1,74,282 |
| తాండూరు | 78,079 | 84,662 | 4,087 | 1,75,225 |

**ఇరుముడిలతో శమబరిమలకు బయల్దేరిన సంగం శ్రీ సీతారామచంద్రజీ మఠ్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : అయ్యప్ప స్వాములు లంగర్ హౌస్ చరిత్రాత్మక సంగం సీతారామ చంద్ర మఠ్, ఆలయ సన్నిధాన స్వాములు ఇరుముడులతో శుక్రవారం శబరిమలకు బయల్దేరారు. శబరిమలైకు వెళ్లిన వారిలో గురు స్వాములు లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డిలతో పాటు స్వాములు భరత్ రావ్, శ్రీనివాస్ యాదవ్, సదా పటేల్, గణేష్, సతీష్, సుశీల్, అరుణ్, సూర్యం, సాయి, నరసింహ, నరేందర్, విఘ్నేష్, రమేష్, సాయి కిరణ్, తాత స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## డేటా ఎంట్రీ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



డాటా ఎంట్రీ ఆపరేటర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిది, మేజర్ న్యూస్ (జనవరి 05)ః ప్రజా పాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల డేటా పనులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి పరిశీలించారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చేపట్టిన డాటా ఎంట్రీ పనులను మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్‌తో కలిసి పరిశీలించారు. ప్రజా పాలన వెబ్ సైట్‌లో డాటా ఎంట్రీ చేసేటప్పుడు దరఖాస్తుదారుని పేరు వారు ఏ ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు. అట్టి సమాచారాన్ని తప్పులు లేకుండా పూర్తి శ్రద్ధతో ఆపరేటర్లు నమోదు చేయాలన్నారు. జనవరి 17 వరకు ఇట్టి పనులను పూర్తి చేయాలని సూచించారు. నమోదు చేసేటప్పుడు వచ్చే కొన్ని సమస్యల పట్ల కలెక్టర్ ఆపరేటర్లకు పలు సలహాలు అందజేశారు.

## "కడా" ప్రత్యేక అధికారిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 5): కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడా) ప్రత్యేక అధికారి కుంచాల వెంకట్ రెడ్డిని ఉడిమేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమ్మరి శ్రీనివాస్, నరేందర్, లక్ష్మణ్ తదితరులు కలిశారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

## అలంపూర్ జోగులంబ శక్తిపీఠాన్ని దర్శించుకున్న జడ్పి చైర్ పర్సన్ సునీతారెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 05)ః జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి శుక్రవారం అలంపూర్ జోగులంబ శక్తిపీఠాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి పురాతన అలయని ర్మాణాలను పరిశీలించారు.

అంతకు ముందు ఆలయ అధికారులు జడ్పి చైర్ పర్సన్ కు ప్రోటోకాల్ ప్రకారం స్వాగతం పలికారు. అక్కడికి వచ్చిన చేవెళ్ల యాత్రికులు సునితమ్మను కలిసి ఫోటోలు దిగారు.



## 25వ డివిజన్‌లో అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతల వితరణ



పీర్జాదిగూడ, మేజర్ న్యూస్ (జనవరి 05)ః పీర్జాదిగుడా మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతల వితరణ పవిత్రమైన కార్యాన్ని 25వ డివిజన్లలో ని స్థానిక కార్పోరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి నివాసంలో మంగళహారతులతో అందించి, అనంతరం డివిజన్ కాలనీ పెద్దలు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి దొంతిరి హరిశంకర్ రెడ్డి పవిత్రమైన అయోధ్య శ్రీరామ అక్షింతలను ఇంటింటికి పంపిణీ చేశారు. తమకు ఇచ్చిన అక్షింతలను తమ పూజ మందిరంలో పెట్టి పూజించాలని కోరారు.



# ఆమనగల్లులో నూతన కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి






ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 5 : ఆమనగల్ మండల కేంద్రంలో నూతన కోర్టు భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేందుకు కృాఎషి చేస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్లులో న్యాయవాదులు ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నాలుగు మండలాలకు కూడలి అయిన ఆమనగల్ పట్టణంలో నూతన కోర్టు భవనం ఏర్పాటు ఎంతో ఆవశ్యకత ఉందన్నారు. న్యాయవాదుల కోరిక మేరకు త్వరలో నిధులు మంజూరు చేయించి ఈ విషయమై ప్రభుత్వం ఉన్నతాధికారులతో చర్చించి స్థల పరిశీలన అనంతరం నూతన కోర్టు భవనం నిర్మించేలా కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఆమనగల్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను పూలమాలలు శాలువులతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి. లక్ష్మణ శర్మ, ఉపాధ్యక్షుడు యాది లాల్, మల్లేపల్లి. జగన్, ప్రధాన కార్యదర్శి దుడ్డు. ఆంజనేయులు, న్యాయవాదులు జి. వెంకట్ గౌడ్, వెంకట్ రెడ్డి, జమీల్ అహ్మద్, రామకృాఎష్ణ, ఎర్రవోలు శేఖర్, మధు, వస్పుల. మల్లేష్, సంతోష్, గణేష్, దేవేందర్, శేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంట్లో రాముడు... ఇంటింటికి రాములవారి అక్షింతలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : అయోధ్యలో ఈనెల 22న సీతారాముల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విగ్నేశ్వర కాలనీలో ఇంటింటికి తిరిగి రాములవారి అక్షంతలను పంపిణీ చేసిన రామ భక్తులు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : ప్రజా పాలన కార్యక్రమలో భాగంగా లబ్దిదారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల డాటా ఎంట్రీ చేయులకు బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయ కౌన్సిల్ హాల్‌లో కంప్యూటర్లు ఏర్పాటు చేశారు.




గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ సమావేశమంలో ముఖ్యంగా సీసీ రోడ్డు ప్యాచ్ వర్క్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్వహణ, హైమాస్ట్ లైట్ల రిపేర్లు, వీధి దీపాలు, ఇతర అభివృద్ధి పనులకు రూ.142.40 లక్షలు కేటాయించడం జరిగింది. ఈ యొక్క అభివృద్ధి పనులకు, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోధించడమైనది. ఈ సమావేశంలో కమీషనర్ బి.శరత్ చంద్ర, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, టిఎస్‌పిడిసీఎల్ ఏఈ, కిస్మత్పూర్, హిమాయత్ సాగర్ అధికారులు హాజరయ్యారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ వార్డ్ కార్పొరేటర్ షాపురం శ్రీనాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన ఆయన అభిమానులు, కార్పొరేటర్ శ్రీనాథ్ రెడ్డి జన్మదిన సందర్భంగా 5వ వార్డు ప్రజలు పలు కాలనీ వాసులు కార్పొరేటర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : ప్రజలు ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని చైర్మన్ దార్గుపల్లి రేఖా యాదగిరి అన్నారు. శుక్రవారం నార్సింగ్ మున్సిపాలిటీలోని 5వ రోజు ప్రజా పాలనలో కార్యక్రమంలో భాగంగా చైర్మన్ దార్గుపల్లి రేఖా యాదగిరి వాటి ఇంచార్జ్ ఈ లచిరాం దరఖాస్తులను స్వీకరించారు. మున్సిపల్ చైర్మెన్ స్వయంగా అప్లికేషన్లు స్వీకరించారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 05) : కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయ భూములను రక్షించాలని గండిపేట్ ఎమ్మార్వోకు ఖానాపూర్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఖానాపూర్ గ్రామ సర్వేనెంబర్ 65 లో గత కొన్నాళ్లుగా గుర్తుతెలియని వ్యక్తులు భూ ఆక్రమణలు చేస్తున్నారు. ఇటీవల చారిత్రాత్మక హనుమాన్ దేవాలయం ప్రహరి గోడలను కూల్చివేసి, రేకుల షెడ్డులను వేశాక ఇట్టి అక్రమాలను విచారించి అక్ర మణలు తొలగించగలరు. అదే విధంగా చారిత్రాత్మక హనుమాన్ దేవాలయం భూములను పరిక్షించేందుకు చర్యలు తీసుకోగలరని ఖానాపూర్ గ్రామ సభ్యుల తరపున విజ్ఞప్తి చేయిచున్నాము. ఈ కార్యక్రమంలో గున్నాల అమరేందర్ రెడ్డి, మన్నే విట్టలయ్య, తలారి మల్లేష్, కన్నాయ్యగారి వెంకటేష్, దుడ్డల రాజు, మాచర్ల రాజు, దుడ్డల లక్ష్మినారాయణ, మారుకంటి విట్టల్ రెడ్డి, తోలకట్టే క్రిష్ణ, ప్రశాంత్ యాదవ్, మెండే నాగేష్, చిక్కరి బిక్షపతి, గునుగుర్తి నరేష్, పసుల ఉపేందర్, మన్నే రఘుపతి, గోడ రవి, గూడ విష్ణువర్ధన్ రెడ్డి, శంకరి గోపాల్, గూడ శశికాంత్ రెడ్డి, డి .సాయి, గున్నాల సందీప్ రెడ్డి, తలారి సంపత్, తలారి మాణిక్, గూడ అమరేందర్ రెడ్డి, పెద్దబాయి పోచయ్య, శంకరి కుమార్, దుడ్డల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రాక



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 05) : మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి శనివారం విచ్చేయనున్నారని జడ్పీటీసీ జంగారెడ్డి శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 11:30 గంటలకు మండల పరిషత్ సమావేశ మందిరంలో లో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైనా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీద అందజేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమానికి కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని జడ్పిటిసి కోరారు.

# అదుపుతప్పి యువకుడు మృతి



చేవెళ్ల (షాబాద్), మేజర్ న్యూస్ (జనవరి 05) : బైక్ అదుపుతప్పి యువకుడు మృాఎతి చెందిన సంఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సంకేపల్లిగూడ గ్రామంలో చోటు చేసుకుంది. ఇన్స్పెక్టర్ యాదయ్యగౌడ్ తెలిపిన వివరాల మేరకు... సంకేపల్లిగూడ గ్రామానికి చెందిన మలే రాఘవేందర్ గౌడ్ (21) గురువారం రాత్ర 11 గంటలకు నాగర్గూడ నుండి తన ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్లుతుండగా బైక్ అతి వేగంగా నడపడంతో భారత్ గ్యాస్ గోదాం వద్ద డివైడర్కి తగలడంతో చాతీ భాగంలో బలమైన గాయం తగిలింది. దీంతో కుటుంబసభ్యులు షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చగా అప్పటికే మృాఎతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృాఎతుడి తండ్రి శ్రీశైలంగౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ప్రతి ఇంటికి శ్రీరాముని అక్షింతలు

### –ఈనెల 22న ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించాలి

### –శ్రీరాముని సేవకు అంకితం కావాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 5) ః రామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ నుంచి శ్రీరాముని అక్షింతలు చేవెళ్ల శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి ఆలయానికి శుక్రవారం ఉదయం చేరుకున్నాయి. అయోధ్య నుంచి వచ్చిన పూజిత అక్షింతలను గ్రామ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, శ్రీరామ భక్తులు శ్రీలక్ష్మివెంకటేశ్వర స్వామి దేవాలయం నుంచి చేవెళ్ల గ్రామంలోని శ్రీరామభక్త హనుమాన్ మందిర్ వరకు మేళతాళాలు, భాజా భజంత్రీలతో, శ్రీరామనామ సంకీర్తనలతో శోభాయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు శ్రీరాముని సేవకు అంకితం కావాలని సూచించారు. ప్రతి ఇంటికి శ్రీరాముని పూజిత అక్షింతలు అందుతాయని, ఈనెల 22న అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ప్రతి ఒక ఇంట్లో దీపాలు వెలిగించి తలపై అక్షింతలు వేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో శ్రీరామ భక్తులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు ఉన్నారు.

